# సంత్ నిరంకారీ

జనవరి 2012

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

విడిప్రతి వెల రూ.10/-

SANT NIRANKARI JANUARY 2012



# SANT NIRANKARI TELUGU
# సంత్ నిరంకారీ

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

**JANUARY 2012** (వివిధ 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

సంపుటి : 15 సంచిక : 1



EDITOR
**Dr. K. GOPALA KRISHNA**

SUB-EDITOR
**K. BIKSHAPATHY**

PUBLISHER
**SANT NIRANKARI MANDAL**
6-2-970, Khairtabad,
Hyderabad - 500 004
Ph : 23317679

**C.L. GULATI**
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Web site : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360



**DTP & PRINTED AT**
**SRI LAKSHMI GRAPHICS**
Chikkadpally, Hyderabad

**Each Copy : Rs. 10/-**

**ANNUAL SUBSCRIPTION**
India / Nepal - Rs. 80/-
THREE YEARS SUBSCRIPTION - RS. 200/-
Asia / Middle East - Rs. 600/-
England : £12 Europe : ε15
America : $20 Canada / Austrila $ 25

**LIFE SUBSCRIPTION**
India / Nepal - Rs. 800/-
Asia / Middle East - Rs. 8000/-
England : £150 Europe : ε200
America : $250
Canada & Australia $ 300

Single Copy Rs. 10/-


## విషయసూచిక


సంపాదకీయం -కె.గోపాలకృష్ణ .....2

శ్రీ గురువచనామృతం -సద్గురు బాబాజీ .....4

**1. వ్యాసాలు**

క్షణంలో పరమాత్ముని యొక్క జ్ఞానం -విజయకుమారి..10

సద్గురునిపై మనసు ధృడత్వమవ్వాలి -ఎమ్. రామలక్ష్మి..17

జీవనగమ్యం - జి. కళావతి..18

జ్ఞానం -రాజ్యలక్ష్మి ...19

అత్త అమ్మ కావాలి, కోడలు బిడ్డ కావాలి -మాణిక్ ప్రభు..20

సమర్పణయే నిజ శిష్యునికి ఆధారం -కామగోని జీవన్ ప్రకాశ్....21

పరమాత్ముని కృప -జి.ఎమ్. రావు... 22

పురుషార్థము -కె.సుశీలారాణి...23

**2. గీతములు / సూక్తులు**

వాక్కు "సుమాలు" - బిక్షపతి..724

గేయము - కాలమనే బండి... -ఎస్. అనంతలక్ష్మి ...25

గేయము - షోడశోపచారపూజ -కె. సునీతారాణి

ఆధ్యాత్మికసూక్తులు -పువ్వుల జగనాన్నథస్వామి ...26

**3. బాలవేదిక**

పశ్చాత్తాపం -రజియా నిరంకారి..27

**4. వార్తావిశేషాలు**

బ్రహ్మైక్యం .28


రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

# చారిటేబుల్ ఫౌండేషన్

సంత్ నిరంకారీ మిషన్ ప్రారంభం నుంచే సమాజ సేవ చేస్తున్నది. దీని నిరూపణ – సంత్ నిరంకారీ సీనియర్ సెకండరీ స్కూల్ (పహాడ్‌గంజ్). క్రమంగా సమాజోద్ధరణ కార్యాలు పెరగసాగాయి. వర్తమానంలో సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారి సంరక్షణలో మరియు మార్గదర్శనంలో యీ మిషన్ రెండు రెక్కలతో పక్షి ఆకాశంలో ఎగిరినట్లు ప్రగతివైపు సాగిపోతున్నది.

మిషన్ యొక్క సత్య సందేశం (నిరంకారుని సాక్షాత్కారం)తో ఒకవైపు చారిటేబుల్ ఫౌండేషన్‌కి కొత్త గుర్తింపు లభిస్తే రెండవవైపు ఫౌండేషన్ కార్యాల ద్వారా నిరంకారీ మిషన్‌కి కూడా ఉన్నతస్థితి లభిస్తుంది. సంత్ నిరంకారీ చారిటేబుల్ ఫౌండేషన్ కేవలం నిరంకారీ భక్తులకే పరిమితం కాదు. ఇది అంతర్‌రాష్ట్రీయ సమాజాన్ని మానవత్వం కొరకు ఒక అపురూపమైన బహుమతిగా నిరూపించబడుతుంది. అందులో నిరంకారీ జగత్తుతో పాటు, ఇతర వ్యక్తులు, సముదాయం, సమాజ సంస్థలు కూడా మానవత్వ ప్రగతిలో భాగస్వాములు అవుతారు.

యదార్థమేమనగా నిరంకారీ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఆధ్యాత్మికతను ధృఢపరచాలి. నిరంకారుని సాక్షాత్కారము సర్వోత్తమ సేవ అవుతుంది. నిరంకారీ మిషన్ ఆరంభమయినప్పటి నుండి ఆద్యాత్మిక బోధతో మానవత్వపు సేవతో పాటు సామాజిక సేవలు చేస్తూ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయి వరకు ప్రశంసలందుకున్నది.

సద్గురుబాబా గారి కృపవలన సంత్ నిరంకారీ చారిటేబుల్ ఫౌండేషన్ అంతర్జాతీయ సమాజానికి ఒక పురస్కారం ప్రసాదించింది. ఇందులో నిరంకారీ జగతితో బాటు బయటి ప్రపంచపు దానదాతలు కూడా సహకారమందించి మానవ ఉద్ధరణలో భాగస్వాములు కాగలరు.

వాతావరణాన్ని నిర్మలంగా, శుద్ధిగా చేయటానికి సద్గురు దేవుని జన్మదిన సందర్భమున 'స్వచ్ఛత అభియాన్' చాలా ఖ్యాతి పొందింది. 'వృక్షారోపణ్' వాతావరణాన్ని శుద్ధిపరిచేది అత్యంత ప్రశంస లందుకున్నది.

నేడు మిషన్ యొక్క ఫౌండేషన్ కొన్ని కార్యక్రమాలు – రక్తదానం స్వచ్ఛత అభియాన్, వృక్షారోపణ మొదలగునవి. మానవత్వాన్ని పరిరక్షించుటకై మరియు భువిని స్వర్గతుల్యం చేసే స్వప్నం నెరవేరగలదు. (హిందీ ఏక్‌నజర్ 1 నుండి 15 సెప్టెంబర్ 2011 నుంచి)

*కె. గోపాలకృష్ణ*

# శ్రీ గురువచనామృతం

*– సద్గురు నిరంకారీ బాబాజీ*



(2009, ఆగస్టు 2వ దినము (ఆదివారం) హిమాచల్ ప్రదేశ్‌లోని నాలాగఢ్‌లో ఏర్పాటు చేయబడిన సమాగంలో సమావేశమైన సువిశాల మానవ పరివారమును సంబోధిస్తూ సద్గురు బాబా హరదేవ్‌సింగ్ మహారాజ్ గారు చేసిన దివ్య ప్రసంగం)

**సాధు జనులారా ప్రేమతో అనండి, ధన్ నిరంకార్!**

సజ్జనులారా చాలాకాలం తరువాత ఈ రోజు మళ్ళీ నాలాగఢ్‌కు వచ్చే అవకాశం లభించింది. ఇక్కడ మీ అందరిని దర్శించే అవకాశం కూడా ప్రాప్తించింది. ఉన్నతమైన భావనలను అనేకమంది మహాపురుషులు చక్కగా వివరించటం, అది వినటం చాలా ఆనందాన్ని కలిగించింది. క్రిందటి సంవత్సరం సుజాన్‌పూర్‌లోని టహారాలో సమాగం జరిగింది. ఇది మీకు తెలుసు. తరువాత ఇప్పుడు కొన్ని రోజుల క్రితమే ఇక్కడికి రావాలనే భావన కలిగింది. నిన్న పంజాబ్‌లోని బిర్నాలా తర్వాత నేడు మీతో గడిపే సమయం దొరికింది.

భక్తుల హృదయాలలో వెదిలే భావనలను వారు సదా సమాజం ముందు ఉంచారు. అనేకులైన గురువులు, సాధువులు ప్రవక్తల ద్వారా మానవ శ్రేయస్సు కొరకై ఈ భావాలను మన ముందుంచటం జరిగింది. తద్వారా ప్రతివ్యక్తి తనను తాను ఉద్ధరించు కోవటానికి ఉపయోగపడుతుంది. ఏ భావాలనైతే నేడు కూడా మహాత్ములు పునరావృతం చేస్తున్నారో, ఏ కార్యమైతే జరగటం లేదు. దాన్ని చేయటానికే మళ్ళీ మళ్ళీ చెప్పటం జరుగుతోంది. ఈనాడు కూడా ఇదే కార్యక్రమం తిరిగి జరుగుతోంది. గిరిజన భాషను, ఇంగ్లీషు, పంజాబ్, హిందీ భాషలను ఉపయోగించారు. పాటలతో, కవితలతో మానవ కళ్యాణానికి ఈ సందేశం ఇవ్వబడుతోంది.

మహాపురుషులు ఇదే ప్రయాసతో, అందరు ఈ విషయాన్ని అర్థం చేసుకుని తమను తాము ఉద్ధరించుకునే స్థితికి చేరాలని, మరియు సమాజ శ్రేయస్సుకు కూడా తమ సహాయాన్ని అందివ్వాలని కాని మానవుడు అంత సులభంగా అంగీకరించే స్థితిలో లేడు. మన పరివారంలోని ఒక పిల్లవాడో ఒక యువకుడో, అతనికి అప్పగించిన పనిని చేయకుండా, వేరే వైపుగా వెళ్ళిపోతే, అతణ్ణి ఇటు మళ్ళించటానికి చాలా ప్రయత్నించాల్సి ఉంటుంది. ఎవరైనా గాఢనిద్రలో ఉంటే అతణ్ణి మేల్కొల్పటానికి చాలా ప్రయత్నించాల్సి ఉంటుంది. ఈవిధంగానే అజ్ఞానమనే నిద్రలో ఉన్నవాణ్ణి మేల్కొలిపే ప్రయత్నం జరుగుతోంది.

**కబీర్ సూతా క్యాకరే, జాగి న జపై మురారి,**
**ఇక్ దిన్ సోవన్ హోమిగా లంభే పాఁవ్ పసారి**

మరియు

**కబీర్ సూతా క్యా కరే, బైఠా రహు అవుర్ జాగ్,**
**జాకా సంగ్ తైఁ బీఛూ తాహి కె సంగ్ లాగి**

నిద్రలో ఉంటే మనకు ఏమి లాభం లేదు. దీనికి భిన్నంగా మనవద్ద ఉన్న దాన్ని కూడా కోల్పోతున్నాము. అందుకే **"బైఠా రహ అవుర్ జాగ్"** అంటారు. జాగృతిలో ఉండి, దేని నుండి విడివడి వచ్చామో దానితో యోగం చెందుము. మహా పురుషులు, సాధువులు, ప్రతి మానవుడు ఈ అజ్ఞాన నిద్ర నుండి మేల్కొని, ఈ వాస్తవంలో స్థిరంగా ఉండాలి. ఎందుకంటే నిద్రలో మనం ఏమి దృశ్యాలు చూస్తామో మనకే తెలియదు. ఒకరోజు తనను తాను బికారిగా చూస్తాడు. భయంకరమైన దృశ్యాలు కూడా చూస్తాడు నిద్రలో. అటువంటి వ్యక్తిని వాస్తవంలోకి తీసుకురావటానికి మేల్కొల్పటమే సాధనం. అతడు నిద్రలో ఉంటే, లేదా మాయలో లీనమై ఉంటే, అతనికి ఏమి చెప్పినా ప్రయోజనం లేదు. అతణ్ణి భ్రమనుండి తప్పించటానికి మేల్కొల్పాలి. వాస్తవం తెల్సినప్పుడు అన్ని భ్రమలు తొలగిపోతాయి. అజ్ఞాన నిద్రలో ఉన్న వ్యక్తులకి ఈ సందేశం మహాపురుషుల ద్వారా ఇవ్వబడుతుంది.

**ఉఠ్ జాగ్ ముసాఫిర్ భోర్ భయా**
**అబ్‌రైన్ కహా జో సోవత్ హై**

ఇది నిద్రించే సమయం కాదు. ఇది జాగృతావస్థలో ఉండే సమయం. ఇది ఆత్మ కళ్యాణం చేసుకునే సమయం. ఈ సమయాన్ని వృధాగా జారవిడుచుకుంటే నిష్ప్రయోజనం. వట్టి చేతులతో వచ్చావు, ఖాళీ చేతులతో వెళ్ళి పోయావు కూడా. ఇహపర లోకాలను వ్యర్థంగా పోగొట్టు కున్నావు.

వర్తమానంలో ఇలా భావించేవారికి, ఈనాడు మళ్ళీ ఇదే సందేశం ఇవ్వబడుతుంది. ఎందుకంటే, వర్తమానంలోనే ప్రతి ఒక్కరు తమను



తాము సంభాళించుకోవాలి. (నిలదొక్కుకోవాలి) భోజనం చేస్తున్నప్పుడు కూడా శ్వాసలు తీసుకుంటూనే ఉంటాము. నీటిని, గాలిని కూడా తీసుకుంటూనే ఉంటాము.

**"నిన్న వీచిన గాలిని నిన్ననే ఉపయోగించు కున్నాము. కాని నేడు వాటివలన ఏమీ ప్రయోజనం లేదు. ఈ విధంగా వర్తమానాన్ని పరిరక్షించుకోవటం కోసం ప్రేరణ ఇవ్వబడుతోంది. మన భవిష్యత్తు ఉజ్జ్వలంగా ఉండేట్టుగా వర్తమానాన్ని తీర్చిదిద్దు కోవాలి."**

మహాపురుషులు, సజ్జనులు ఈ సందేశాన్ని ప్రతి ఒక్కరికీ అందిస్తున్నారు. దీనిని అర్థంచేసుకుని ఆవిధంగా మారటం సర్వశ్రేయస్కరం. కొన్ని అటు వంటి మార్పులు జరిగాయి. అందులో హరితవిప్లవం ఒకటి. ఇందులో Agriculture (వ్యవసాయం)కు చాలా Boost(ప్రోత్సాహం) లభించింది. చాలా విధాల మనకు లాభం కలిగింది. దీనిని మనం హరితవిప్లవం అన్నాము. ఈవిధంగానే శ్వేత క్రాంతి, పాలకొరకు Dairy Forming రూపంలో ఎంతో లాభాన్ని పొందాము. మరి ఒకటి Industrial Revolution (పారిశ్రామిక విప్లవం)తో మనకు ఎన్నో వస్తువులు లభించాయి. ఈ ప్రాపంచిక విప్లవాలు శరీరంతో యోగమై ఉన్నాయి. వాటిని చూసి ఎంత మార్పు వచ్చిందా అని అనుకుంటాము. ఈవిధంగానే ఒక విప్లవం జరిగి, సత్యంలో జీవితం నిలకడ చెందాలి. అజ్ఞానపు నిద్ర నుండి మేలుకోవాలి.

**"వేటగాడు వస్తాడు, వల పరుస్తాడు**
**గింజలు చల్లుతాడు, మేము ఇరుక్కోము**
**అని పక్షులు ఉచ్ఛరిస్తూనే ఉన్నాయి."**

అయినా ఇరుక్కున్నాయి. విని విన్పించ టంలో ఏమీ విశేషం లేదు. సత్యాన్ని తెలుసుకొని

అనుభూతి చెందటంలోనే విశేషం ఉంది. దాన వత్వాన్ని అణగద్రొక్కి మానవత్వంలో స్థిరం చెందాలి. భ్రమలను వదలాలి. ఈ విప్లవం మనలను దారి తప్పకుండా లక్ష్యం వైపుగా తీసుకుని వెడుతుంది. ఎప్పుడు స్వార్థంగా ఆలోచించెదము. ఆస్థానంలో అందరి శ్రేయస్సును కోరుకుంటున్నాము. ఎంతో మార్పు వచ్చింది.

మహాపురుషులు, సజ్జనులు ఎవరైతే మేలుకున్నారో, ఇతరులకు కూడా లాభాన్ని అందిస్తున్నారు. మరియు ఇతరులకు కూడా మేలు చేస్తున్నారు. యుగాల తరబడి మహాపురుషులు అంటున్నారు. ఇందులో పరమాత్మునికి లేదా భక్తులకు ఏమి నష్టం వస్తుంది? పరమాత్ముడు తన స్థానంలో స్థిరంగా ఉన్నాడు. మరియు ప్రభువును పొందిన భక్తులు తమను తాము ఉద్ధరించుకున్నారు. కానీ నష్టం అంటూ ఏదైనా ఉంటే, నీకే జరుగుతోంది.

**"నదీ మామూలుగానే ప్రవహిస్తోంది నిర్మలంగా. నిర్మలమైన జలం ప్రవహిస్తోంది. చల్లటి నీరు. దానిని సేవించకపోతే ఎవరికి నష్టం? ఎవరు దప్పికతో ఉంటారు? "**

ఈవిధంగానే మహాపురుషులు, భక్తులు, మానవులకు, నీవు కూడా ఈ లాభాన్ని పొందమని ప్రేరేపిస్తున్నారు. ఖాళీ చేతులతో వచ్చావు. కానీ ఖాళీ

చేతులతో వెళ్ళకు. అటువంటి సంపదను కూడగట్టుకుని వెళ్ళు. ఈ నరజన్మను పొంది దీనిని వ్యర్థం చేసుకోకు. దీనిభావం ఏమిటంటే, మహాత్ములు, సజ్జనులు యుగాల తరబడి ఇదే సందేశాన్ని ఇస్తున్నారు. కానీ లోకులు వజ్రాన్ని వదిలిపెట్టి గాజు ముక్కలను కొంటున్నారు. **సంతులు మహాపురుషులు మానవునికి సందేశం ఇస్తూ, కొంచెం అయినా తెలివిని ఉపయోగించుకోండి. ఎలా సంపాదించాలా అనే తెలివి బాగానే ఉపయోగిస్తావు? ఏవిధంగా పేరుప్రతిష్టలు సంపాదించుకోవాలి? కాని ఎక్కడైతే తెలిపి అధికంగా అవసరమో, అక్కడే అమాయకత్వంగా వ్యవహరిస్తున్నారు.**

అందరికీ ఈ సందేశాన్ని మహాపురుషులు ఇస్తూ వచ్చారు. ప్రపంచంలోని ప్రతి ఒక్కరిలో ఈ మార్పు రావడం అనివార్యం. దీనినుండి ఎవ్వరినీ వేరుపరచలేము. ఒకచోట ఏసుక్రీస్తు ద్వారా, మరియొకచోట మహమ్మద్ ప్రవక్తద్వారా, శ్రీగురునానక్ దేవుల ద్వారా ఒకచోట శ్రీరాముని ద్వారా, మరియు శ్రీకృష్ణుని ద్వారా ఈ సందేశం ఇవ్వబడింది. ఒకచోట కబీర్‌జీ వచనాలు మరియొక చోట మీరాబాయి, ఇంకొకచోట బుల్లేషాజీ ద్వారా ఈవిధంగా అనేక రూపాలలో విభిన్నమైన సమయాలలో ఈ సందేశమే ఇవ్వబడింది. ఎవ్వరికైతే హద్దులు లేవో, అటువంటి పరమాత్మున్ణి నిరాకారుడనీ, అకాలపురుషుడనీ అంటారో అదే సత్యము. ఈ వాస్తవాన్ని గ్రహించడం అనివార్యం.

**"ఆది సచు జుగాది సచు హై భీ సచు**
**నానక్ హోసీ భి సచు"**

ఇదే సత్యము – నిన్న ఉన్నది, ఈనాడు ఉంది మరియు ముందు కూడా స్థిరంగా ఉంటుంది.

దీనిలో ఏమీ తరుగుదల, పెరుగుదల ఉండదు. ఇది అంతటా వ్యాపించి ఉన్న పరమశక్తి.

**"జిమీ జమాన్ కె బిఖై సమ్మసతి ఏక్ జోత్ హై"**

ఇది అంతటా వ్యాపించియున్న పరమశక్తి.

**ఖుదా వో హర్‌గిజ్ ఖుదా నహేంహై**
**జో ఉధర్ తో హైపర్ ఇధర్ నహీం హై**

ఒకచోట ఉండి, మరియొక చోట లేనివాడు పరమాత్ముడు కాడు. ఈతడు సర్వవ్యాపి. ఎవ్వరైతే ఇతడిని కణ, కణంలోనూ చూస్తాడో అతడు ఈ సత్యంలో స్థిరపడినట్లే. దేనినుండి అయితే సర్వం ఉత్పన్నం అవుతుందో అయినా పరిపూర్ణంగా ఉంటుందో, కాని భౌతిక దృష్టితో చూస్తే ఇందులోనుండి ఇంత తీసివేస్తే, అంత తరిగి పోతుంది కదా. ఒక బాల్చీ నుండి 20 బిందెల నీళ్ళు తీసేస్తే, మిగిలినవి బాల్చీలో ఉన్నాయి. ఈ పరమశక్తి అటువంటి శక్తి, పరమాత్ముడు, నిరాకారుడు, అకాలపురుషుడు, ఈతడి నుండే సర్వం ఉత్పన్నం అవుతూ ఉన్నప్పుడు ఈ పరమశక్తిలో కొంత తరుగుదల ఉంటుంది అంటే అది సరికాదు ఈతడు

నిండుగా ఉన్నాడు. ఎల్లప్పుడూ నిండుగానే ఉంటాడు. ఈతడి నుండి దేనిని వేరుగా చేయలేము. ఇందులో ఏమీ తరుగు ఉండదు. ఈతడు నిత్యం వెలుగుతూ ఉండే సూర్యుని లాంటివాడు.

**మనకు ఉదయం సాయంత్రం ఉంటాయి. రాత్రి పగలుఉంటాయి. సూర్యునికి ఉదయం, సాయంత్రం, రాత్రి, పగలు ఉండవు. అక్కడ ఎప్పుడూ దినమే. వెలుగే వెలుగు. మనం ఏ పొజిషన్ (స్థితి)లో ఉన్నామో అన్న దాన్ని బట్టి ఆధారపడి ఉంటుంది.** ఈవిధంగా పరమాత్మ, ఈశ్వరుడు నిరాకారుడు, ఎవరినైతే శాశ్వతునిగా సంబోధిస్తారో ఈతడు ఎప్పుడు నిశ్చలంగా ఉంటాడు. ఇతనితో యోగం చెంది, ఈ సత్యాన్ని గ్రహించినవారు, తమ జీవిత యాత్రను కూడా ఈ వెలుగులోనే కొనసాగిస్తారు.

సృష్టికర్త ఒకరు, సృష్టి ఒకటి. సృష్టిలో మార్పులు ఉంటాయి. కాని సృష్టికర్తలో ఎటువంటి మార్పు ఉండదు. సముద్రంలో అలలు ఎగిసిపడటం మనం చూస్తూనే ఉంటాం. కాని సముద్రం యొక్క ఉనికిలో ఏమీ మార్పు ఉండదు. అలలు ఉన్నా, లేకున్నా సముద్రమే. ఈవిధంగా ఈ ప్రకృతి ఇది ఒక రచన. దానర్థం సృష్టికర్త లేడు అది కాదు. సృష్టి ఉంది. ప్రకృతి ఉంది. అప్పుడు కూడా సృష్టికర్త ఉన్నాడు. ఈ సృష్టి లేనప్పుడు కూడా సృష్టికర్త ఉన్నాడు.

ఈ సృష్టి యావత్తూ నశించిపోయినా కూడా సృష్టికర్త ఉంటాడు. ఈ రెండింటిలో ఏది గొప్పది? అని ఆలోచించుకోవాలి. గతంలో ఉన్నది, ఇప్పుడు ఉన్నది, మరియూ భవిష్యత్తులో కూడా ఉండే దానికే విలువ ఉంటుంది.

ఈ విధంగా సర్వోన్నతమైన విషయం వైపు ఈ ప్రకారముగా భక్తులు, మహాపురుషులు, సంతుజనులు మానవులను మరలించుచున్నారు. ఈ కార్యం చేత మానవ ఉద్ధరణ జరుగుతుందని వారెరుగుదురు. ఈ వైపు మళ్ళితే, ఈ ప్రభునితో కలిసి వుంటారు. అప్పుడు శుభకరమౌతుంది. అప్పుడే వారు లోకంలోకి రావడం సార్థకమవుతుంది. అప్పుడే త్యాగశీలుడౌతాడు. సేవ చేయగలుగుతాడు. అలా కానిచే సేవకు బదులు దోపిడీ చేస్తాడు. అందువలనే మహా పురుషులు ప్రతి ఒక మానవుని గురించి ఆలోచిస్తారు, ప్రతి వారి జీవితం సత్యంగా సాగాలని ప్రయత్నిస్తూ వుంటారు. "మానవులారా మీరు గూడా యోచించండి" అంటూ సందేశం ఇస్తారు. ఎందులో శ్రేయస్సు ఉందో ఆలోచించండి? దేన్ని పొందాలని ధర్మగ్రంథాల్లో రాయబడింది? మహాపురుషులు చెప్పినా వినని వారికి చదవని వారికి సంబోధించారా కాదు. విన్నవారికి చదివిన వారికే వారు ఎలుగెత్తి చెపుతారు.

నీవు చదివావు, విన్నావు కూడా. కాని మనసు వుంచలేదు. వినటం, చదవటం పుణ్యము అనుకుంటావు. వినకపోతే పాపమనుకుంటావు. దీన్ని పాపపుణ్యముల తరాజు (త్రాసు)లో తూచావు. ఇది పాపపుణ్యముల విషయం కాదు. ఇది పొందేది మరియు లీనమయ్యే విషయం. మొదటి నుంచి చదువుతూ వింటున్నావు. అయినా –

**పడే సునె కియా హోఈ ।**

**జఉ సహజ్ న మిలియలో సోఈ ।**

మరియు

**బైఠా పండిత్ పఢే కురాన్,**
**బిన్ దేఖే కా కరే బఖాన్ ।**
**తూ కహె కాగద్ కీ లేఖీ,**
**మై కహూ ఆంఖన్ కీ దేఖీ**

పండితుడు కూర్చొని కురాన్ చదువుతాడు. చూడకుండా వర్ణిస్తున్నాడు. నీవు పుస్తకంలోది చెపుతున్నావు. నేను కంటితో చూసి చెపుతున్నాను.

చదివి వినుట వరకే పరిమితమై వుండే జనులారా! కబీరు పొందిన స్థితిలోకి రండి. అలా నడవండి. అప్పుడే మీరు విన్నది, చదివింది సార్థకం.

**'జె సహజ్‌న మిలిఓ సోయీ'** ఇది సహజంగా లభించకపోతే లాభమేమి? ఇంతకు ముందే మీరు విన్నారు. చిలకలు విన్నాయి – పలికాయి. అయినా ఏమి దొరికింది. అవి సారము గ్రహించలేకపోయాయి. అవి వేటగాడు వస్తాడు, వల పరుచుతాడు, మమ్మల్ని పట్టుకోతలంచుతాడు మేము చిక్కము. ఇది విని వేటగాడు "వాటికి తెలిసిపోయింది. చిక్కవు" అనుకుని చింతతో ఈ రోజు అంగడిలో ఏమి అమ్ముతాను? సంపాదన ఎలా వస్తుంది? నేను ఎంతో దూరం నుంచి అడవికి వచ్చాను. బహుశా కొన్ని మూర్ఖ పక్షులు చిక్కవచ్చు" అని ఆలోచన వచ్చింది. వల పరిచాడు. గింజలు చల్లాడు. గింజలను చూడగానే చిలకలన్నీ రివ్వున గింజలపై వాలాయి. వేటగాడు వెంటనే వలను ఎత్తి భుజంపై వేసుకుని పోసాగాడు. వలలో ఇరుక్కున్న ప్పటికీ చిలకలు వేటగాడు వస్తాడు, వల పరుచుతాడు, మమ్ములను పట్టుకుంటాడు, మేము చిక్కము అని పాడుతూనే వున్నాయి. చిలకలు విన్నాయి, వినిపించాయి. దాని అర్థం ఏమిటో తెలుసుకోలేక పోయాయి. తెలుసుకుంటే అవి అలా అనుభూతి (Realization), జాగృతి (Awareness) కలిగితే అవి బంధింపబడేవి కావు. ఏమి చెపుతున్నారో దాన్ని తెలుసుకుంటే వినటం, చదవటం సార్థకం అవుతుంది. చెప్పింది విన్నది చదవటానికి, వినటానికి కాదు. చెయ్యడానికి. దాసుడు ఒక ఉపమానాన్ని చాలాసార్లు చెప్పాడు. ఒక మహాత్ముడు తన చేతిని చాచి ఒక వేలును ఎత్తాడు. వారి శిష్యులందరు నలువైపుల నిలబడి ఆ వేలివైపు మిటకరించి చూచుచుండిరి. మీరు దేన్ని చూస్తున్నా రని మహాత్ముడు అడిగాడు? "మీ వేలివైపు" అని చెప్పారు. కాదు నేను చేయి చూపి వేలు ఎత్తి ఎదురుగా చంద్రుడు ఎంత అందంగా ఉన్నాడో చూడండి అని సంకేతం చేస్తున్నాను ఇదే నా అభిప్రాయం అని అన్నాడు. ఇలాగే జరుగుతుంది. అటు చూడు అని మహాపురుషులు చెపుతున్నారు. మనము మహా పురుషుల వాక్కులకే పరిమితమయ్యాము. మీబుద్ధి అంతవరకు చేరనిచో మానుంచి సహాయం పొందండి అని మహాపురుషులు పదే పదే ఆహ్వానిస్తున్నారు.

**కరఉ బెనంతి సునహు మేరే మీతా సంత్ టవాల్ కీ బేలా।**
**ఈహా ఖాటి చలహు హరి లాహా ఆగై బిసను సుహేలా।**

మీకు ఆలోచన రాకపోతే మీ అజ్ఞానం (Innocence) ఒప్పుకుంటాము. ఇప్పుడైనా యీ సత్యాన్ని తెలుసుకోండి. చెప్పేభావం సంతుల మహా పురుషుల పలుకులు, మహాపురుషుల వచనాలు ఒక సందేశము, పిలుపు రూపముగా మానవుల వరకు అందించబడినవి. కాని దాసుడు నిన్న బర్నాలాలో చెప్పినట్లు:–

మానవుల వద్ద, "ఎందుకు?" – "కాని" అనే ఎన్నో సాకులు వుంటాయి. మహాపురుషులు చెప్పినప్పుడు గూడా, మేము నమ్ముతాము కాని ముందు ఈ షరతులు చేయండి అని లోకులు అంటారు.

ఎన్నో సార్లు అటువంటి విషయాలు ప్రస్తా

వించుతారు. ఒక బాలుని వృత్తాంతం స్ఫురించింది. ఒక బాలుడు పదే పదే పంతం పడుతూ నీమాట తప్పక వింటాను. కాని నాకు మీసాలు పెరగాలి అని అంటాడు. నీవు ఇంత మంకుపట్టు పట్టావు కనుక నీకు మీసాలు పెరిగే ఉపాయం చెపుతాను. అని ఒక పెద్దమనిషి అన్నాడు. నీకు మీసాలు పెరిగే చోట ముక్కు కింద, పెదాలపైన రాత్రిపూట తేనె రాసుకుని పడుకో. ఉదయం లేవగానే మీసాలు పెరుగుతాయి అని చెప్పాడు.

బాలుడు నిద్రించాడు. ఉదయం లేవగానే అద్దం ముందుకు వెళ్ళి చూడగా మీసాలు మొలవటం చూసి ఆశ్చర్యపోయాడు. సంబరపడుతూ అద్దానికి దగ్గరగా వచ్చాడు. చూడగా మీసాలు కదులుతున్నట్లు కనిపించింది. జాగ్రత్తగా చూడగా అవి చీమలు. ఈవిధంగా లోకులు ఎన్నో షరతులు పెడతారు పరిణామం:–

మానవులు తాము ఉద్ధరింపబడాలని మహాపురుషులు అభిప్రాయపడుతున్నారు. భ్రమల నుంచి వైదొలగాలి. యదార్థాన్ని నిలుపుకోవాలి. శాశ్వతానందాన్ని పొందాలి. ఇదేవారి ఆశయం. ఏగ్రంథాలైతే చదివావో దాని సారాన్ని గ్రహించాలని ప్రతి మానవునికి ఈ సందేశమును, ఆహ్వానవమును ఇస్తున్నారు. నీవు చదివింది విన్నది తెలుసుకుంటే అంతా సార్థకమవుతుంది.

నేటి సంత్ సమాగంలో ఇటువంటి భావాలు అందరి సమక్షంలో వుంచబడినాయి. జీవనయాత్ర సాగిస్తూ ఇటువంటి భావాలు జీవితభాగంగా వుండాలి. మహాపురుషులు వాటినికూడా ప్రస్తావిస్తూ:–

మనము ప్రేమతో వుండాలి. ఇతరులకు సంతోషం ప్రసాదించు. ఎవరిపట్ల కూడా ద్వైతభావం వుంచగూడదు. మనం ఇతరులకు సహాయ పడాలి. ఇతరుల పట్ల సహనంగా వుండాలి. మృధువుగా మాట్లాడవలెను. ఈవిధంగా జీవన యాత్ర సాగిస్తూ, వీటిని అలవరుచుకోవాలి.

దాసుడు ఇంకా అధికప్రసంగం చేయ కుండా ఈ పలుకులతోనే మీ నుంచి విరామం కోరుతున్నాడు. ఈ ప్రార్థనతో పాటు భగవంతుడు అందరికి విపులంగా చర్చించిన ఈ జాగృతిని ప్రసాదించుగాక. అందరూ అజ్ఞాననిద్ర నుండి మేల్కొందురు గాక. అందరూ సత్యాన్ని తెలుసు కొందురు గాక. ఎవరిని "రామ" అని అంటారో "అల్లాహ్" అని సంబోధిస్తారో, అకాలపురుషుడు అంటారో, 'ఈశ్వరుడు' అంటారో, దేవుడ'ని అంటారో, విఠ్ఠల్ అని అనంతమైన నామాలు గల పరమ అస్తిత్వాన్ని అందరూ తెలుసుకొందురుగాక.

నీవు ధర్మగ్రంథాలని పాపపుణ్యాలదృష్టితో చూస్తున్నావు. ధర్మగ్రంథాలలో ఒక సత్యాన్ని తెలుపబడింది. దాన్ని ప్రతి మానవుడు తప్పనిసరిగా తెలుసుకోవాలి.

***సాధు సజ్జనులారా! ధన్ నిరంకార్!***

వ్యాసాలు

(శ్రీ కీ॥శే॥ సయ్యపురాజు క్రిష్ణంరాజు గారి రచనలు, గేయాలు మీ ముందు ఉంచుటకు మేము చేసే చిరు ప్రయత్నం)

# క్షణంలో పరమాత్ముని యొక్క జ్ఞానం

భగవంతుడు మీ శరీరమునకు దూరంగా లేడు. మన గమ్య స్థానంలో ముందే ఉన్నాము. కాని మనకు తెలియదు ఏవిధంగా అంటే తన తండ్రిని తెలుసుకోలేని బాలకునివలె తన తల్లి ద్వారా విని తెలుసుకుంటాడు (చూడగలుగు తాడు) ఇదే విధంగా సద్గురువు దర్శనం ద్వారా పర మాత్ముని చూపిస్తారు చేతిలోని పువ్వును నలుపుటకు ఆలస్యం అవుతుంది కాని పరమాత్ముని చూచుటకు ఏమీ ఆలస్యమవ్వదు. ఈ అధికారం కేవలం జీవికే కలదు అటువంటి బుద్ధి (జ్ఞానం) కేవలం మానవునికే పరమేశ్వరుడి చ్చినాడు. ఈ ఆత్మ పరమాత్ముని మరచి దూర మయింది దీని వలన ఈ మనసుకి మలినం అంటుకుంది సద్గురువు ఎప్పుడు ఈ ఆత్మయొక్క ఆవరణము తొలగించునో అప్పుడు ఈ ఆత్మ పరమాత్మలో ఐక్యమొందుచున్నది మనస్సు తనంతట తానే శుద్ధి అగుచున్నది.

సద్గురు బాబా గారు రాత్రి – పగలు, ఉదయం – సాయంత్రం, యవ్వనం – ముసలితనం, స్త్రీ – పురుషులు, రోగి – ఆరోగ్యవంతుడు, బీద – ధనవంతుడు, ఎరుపు – నలుపు, మొదలగు ఏ తేడాను చుడకుండా పరమాత్ముని చూపిస్తున్నాడు ప్రతి జిజ్ఞాసువునకు నేటి కాలపు సద్గురువు ఒక్క క్షణంలో బ్రహ్మజ్ఞానం ఇచ్చి ప్రాణులను చావు – పుట్టకలనుండి ముక్తులుగా చేయుచున్నారు దీని వలన ప్రాణులకు 84 లక్షల జీవరాసులలో తిరగవలసిన అవసరం లేదు. వారు ముక్తిని పొందుచున్నారు.

పరమాత్మునిలో ఐక్యమవుచున్నారు ఏవిధంగా అంటే ఒక నీటి బిందువు సముద్రంలో కలసి సముద్రరూపమును దాల్చినట్లుగా. ఇందు నిమిత్తము ఒకసారి శిరస్సు వంచవలసిన అవసరంఉంది. మీరు నమస్కరించిన వెంటనే బాబా గురుబచన్‌సింగ్ గారు చావు– పుట్టుకల బంధములను వెంటనే త్రెంచివేయుదురు. ఈ లోకంలో ఆనందాన్ని అనుభవిస్తూ భవ సాగరమును దాటండి.

మనకు సమాకాలీన సద్గురువు బాబా గురు బచన్ సింగ్ గారి దివ్య చరణాలు దొరికాయి. వీరు మనకి ఇహలోక పరలోక సుఖములను ఇచ్చుచున్నారు. నా చుట్టూ సర్వము వ్యాపించిన ఈ నిరంకార్ అనుక్షణం మమ్ములను రక్షిస్తాడని ఈ సత్య సందేశము ముందుకి వ్యాపించుచున్నది. లోకంలో అన్ని పనులలోను శ్రేష్టమయినదేది? సద్గురువునికృపతో పరమాత్ముని తోటి కలపడమే అన్నింటికన్నా మంచిపని ఆ కలయికను విడదీ యుటయే చాల చెడ్డ పని, ఇంతకు మించిన చెడ్డపని లేదు. వ్యతిరేకించేవారు నిజమేదో తెలుసుకుని అప్పుడిక్కడ స్థిరపడ్డారు. నాటకం యొక్క తీరే ఇది ఓడిపోయేటటువంటి, నెగ్గేటట్టువంటి, రెండు జట్లకు ఆట జరుగుతుంది. ఇందులో ఒకటి ఓడిపోతుంది, రెండవది నెగ్గుతుంది ఆట యొక్క ఆనందం ఇందులోనే ఉంది పగలు యొక్క విలువ ఎప్పుడు ఉందంటే రాత్రి ఉన్నప్పుడు.

లోకులు కృతయుగమును గొప్పదిగా భావిస్తారు. కాని ఆ రోజుల్లో కూడా విరోధులున్నారు. ఎక్కడ ప్రహ్లాదుడు నమ్మేవాడో అక్కడ వ్యతిరేకి హిరణ్యకశిపుడు ఉన్నాడు. విరోధం అహంకారం వలన "నేను నేను" అనే కారణం వలన కలుగుతుంది.

హిరణ్యకశిపునిలో " నేను" అనే అహంభావం పెరిగింది. అతడు సర్వం నేనే అని తలంచెడివాడు. సాధు సాంగత్యంలో అహంకారం తీసివేయ బడుతోంది. సర్వ శక్తి మంతుడయిన పరమాత్ముని యొక్క జాడ తెలియపర్చడం జరుగుతోంది. "నేను నేను" అనడం యొక్క అలవాటును తప్పించి "నీవే నీవే" అనడం నేర్పబడుతోంది. పరమాత్ముడే విశాల శక్తి సంపన్నుడు. ఇక్కడ ఇతని అనుభవమునే కలిగిస్తారు. పరమేశ్వరుని యొక్క ఈ విశాల నాటకం చూడండి హిరణ్య కశిపుని ఇంటిలోనే భక్తప్రహ్లాదుడ్ని సృష్టించాడు. ప్రహ్లాదుడు పుత్రుడయినప్పటికి యదార్థమునే ఒప్పుకున్నాడు, కానీ తండ్రికి జడవలేదు.

సర్వత్రా వ్యాపించిన రాముడ్నే ఒప్పు కున్నాడు. ఇతడి శక్తినే పూజించెడివాడు ప్రహ్లాదుడు తన తండ్రి యొక్క "నేను" అనే అహంకారమునకు వ్యతిరేకంగా ఉన్నాడు. సత్యం మీదే భక్తులు పూర్ణ విశ్వాసంతో నిలబడి ఉంటారు. చివరికి సత్యానికే విజయం కలుగుతుంది భక్తుని మాటే చెల్లుతుంది. హిరణ్య కశిపుడు దేవతల ద్వారా అనేక వరములను పొందియే ఉన్నాడు. కాని పరమేశ్వరుడు హిరణ్య కశిపుడు మరణం నుండి తప్పించుకో లేనటువంటి నాటకమును సృష్టించెను. మనుషుల ద్వారా చావు రాకూడదు, దేవతల ద్వారా చావు రాకూడదు, రాత్రి చావకూడదు, పగలు చావ కూడదు, ఇంటిలో చావకూడదు, బైట చావకూడదు, మొదలగునవి వస్తాదులచే చావకూడదు.

దాసుడు చెప్పేది ఇదంతా చేసేవాడు పరమేశ్వరుడు. పరమేశ్వరుని సహకారం దొరికిన వారందరి యొక్క కార్యములు సిద్ధించుచున్నవి. సంపూర్ణ విశ్వాసం చూపించినవారికి మానసిక శారీరక రోగములు వ్యాపించవు ఈర్ష్య మొదలగునవి పోవును. అటువంటి దృఢ విశ్వాసం గల భక్తులయొక్క, శిష్యుల యొక్క కార్యములు నిరంకార్ స్వయంగా నెరవేరుస్తారు. ఏ భక్తుడు సంపూర్ణంగా పరమేశ్వరునికి అర్పితమవుతాడో ఆ భక్తుడు తెలిసి తెలియక చేసిన పాపములనుతుడిచి వేస్తాడు. కాని ఇక ముందు జాగ్రత్తగా ఉండమని మరలచైతన్య పరుస్తాడు. తప్పులు చేయవద్దని అంటాడు. భక్తులను దు:ఖపెట్టేటటువంటి ఏ పని చేయవదు. మిలటరీలో కూడా తగువులు పెట్టుకుంటే కఠిన శిక్ష అనుభవించవలసి వస్తుంది. ఇదే విధంగా ఎవరు శిష్యులు అయి తిరిగిపరనింద, అనేక కర్మలలో పడిపోతారో వారికి భగవంతుడు అధిక శిక్ష విధిస్తాడు. ఇందుచేత శిష్యులయొక్క, మహాపురుషులయొక్క నింద ఎన్నడు చేయకూడదు.

శిష్యులకు, మహాపురుషులకు అన్ని విధాల ప్రేమ, సత్కారములు చూపించాలి. అప్పుడే భగవంతుని దయకలుగుతుంది. పరమేశ్వరుడు క్షణంలో భక్తుల క్లేశములను దూరం చేస్తాడు. ఏ విధమయిన కష్టమును రానీయడు. భక్తుల మార్గము అందరిని తనవారిగానే చూసుకొనుట, ఇది చెడ్డ వారిని మంచివారిగా చేసే మార్గము.

దాసుడు చెప్పే భావం, ఇదంతా చేసేవాడు పరమేశ్వరుడు. పరమేశ్వరుని సహకారం దొరికిన వారందరి యొక్క కార్యములు సిద్ధించుచున్నవి. సంపూర్ణ విశ్వాసం చూపించినవారికి మానసిక శారీరక రోగములు వ్యాపించవు. ఈర్ష్య మొదలగునవి. పోవును. అటువంటి దృఢ విశ్వాసం గల భక్తులయొక్క, శిష్యుల యొక్క కార్యములు నిరంకార్ స్వయంగా నెరవేరుస్తారు.

పరమేశ్వరున్ని భక్తులు తమ శరీరమునకు దగ్గరగా చూస్తారు. ఇతడే అందరికన్నా పెద్దవాడు. అందరికి ఆది. ఇప్పుడు ఉన్నాడు. ఎవరూకూడ

లేకపోయినప్పటికి ఇతడే ఉంటాడు. లోకం లోని అన్ని వస్తువులు మార్పుచెందుతూ ఉంటాయి. నేడు ఉంటే రేపు ఉండవు. ఈ నిరంకార్ ఒక్కడే ఎల్లప్పుడు ఉండేవాడు. ఇతడ్ని దగ్గరగా చూస్తూ ఎవరికి చెడ్డ చేయవద్దు. ఇతడే అందరికి రక్షకుడు.

నేడు ధనికులు– పెదలు, చిన్న – పెద్దలు, ఆస్తికుడు– నాస్తికుడు, ప్రతి జాతి వర్ణము వారు కట్టుదిట్టంగా ఏ వస్తువును కోరుచున్నారో దాన్ని సుఖము అంటారు. ముసలివానికి సుఖం కావాలి. ఒక ఆరోగ్య వంతుడు సుఖం కోరుతున్నాడు. రోగి సుఖం కోరుచున్నాడు. గొప్ప గొప్ప విద్వాంసులు, వేదాంతులు సుఖమును కోరుచున్నారు. సమాధిని అభ్యసిస్తున్నాడు దాన్ని ఆనందం అని అంటారు సమాధిలో ఉంటారు. భౌతిక సుఖములను సుఖమని తలంచుచున్నారు. ఇది దు:ఖ కరమయిన విషయము. కర్మ త్యాగం చేసి ఇతరులకు భారమవరాదు. స్త్రీని ఒక పాముగా భావించి పురుషుని కరచి పాడుచేయునని వీరి ఉద్దేశ్యము.

ఈ మానవ శరీరము జీవాత్మకు చాలా అవసరము. ఈ అవసరం యొక్క సఫలత కర్మమీద ఆధారపడి ఉంటుంది. కర్మకోసం గృహస్తము, సమాజము మరియు రాష్ట్రమే ఒక క్షేత్రము. కృష్ణుడు భగవద్గీతలో కర్మ చేయుటకు ప్రోత్సాహమిచ్చినాడు. నిర్వాణ పధమును చేరుటకు కర్మ యొక్క ఫలితమును విడిచిపెట్టమని బోధించెను.

నేడు ప్రజలు రామ నామమును శ్రద్ధతో తలుస్తున్నారు. వారి విగ్రహములు దేవాలయాలలో పూజించబడుచున్నవి. కాని వారు చేసిన కార్యమును ఎవరు తలంచుటలేదు. అనగా ఆ కర్తవ్యము, కర్మలను ఎవరు తలంచుటలేదు. అనగా ఆ కర్తవ్యము, కర్మలను ఎవరు ఆచరించుటలేదు. యదార్ధ మేమనగా వారు చేసినటువంటి కార్యమును తన జీవితంలో ఆచరించుటచే రాముని యొక్క యదార్ధమయిన పూజ. రామ కధను చేప్పినంత మాత్రముచేత ఏమి అవ్వదు. రాముని లాంటి గుణములు మన జీవితంలో ఉండాలి. శ్రీరాముని భార్య సీత, రావణుని ద్వారా అపహరించ బడినప్పుడు తన భార్య వియోగంలో నా భార్య ఎక్కడికి వెళ్లిందని చెట్లను పశువులను, పక్షులను అడిగినట్టు చరిత్రా ధారములు (రామాయణం) గలవు. దీని సరియయిన అర్ధమేమనగా వారు సీతను (స్త్రీని) బంధమునకు కారణమని ఎన్నడు తలవలేదు. మర్యాద పురుషోత్తమునికన్నా రాముడ్ని బ్రహ్మ జ్ఞాని గాను, ధర్మాత్ముడని మరియు సాకార రూపంగా ఎంచబడెను. రాముడు భగవంతుడని అంటారు. ఒక వేళ కొంత మంది రాముడ్ని భగవంతుడని నమ్మక పోయినందువల్ల ఏలోటు రాదు. కాని వారు ఈ సమాజంలోనే ఉన్నారు. కాని వారు ఏంచేసినా సమాజం కోసమే చేసినారు. వారు గృహస్తులుగానే ఉన్నారు. గృహస్తజీవితము కూడా పూర్తిగా నిర్వహించిరి. వారు సాధువులకు, భక్తులకు ఆరాధ్యులుగా ఉండిరి, వారు ప్రజాపాలకులుగా ఉండిరి, మంచి గృహస్తులుగాఉండిరి, ఇక్కడ మేము ఇంతే చెప్పవలసి ఉంది.

భక్తుల యొక్క మరియు భక్తి యొక్క నామము తలచే ప్రజలు ఆంజనేయుని తలుస్తారు, కాని ఆంజనేయుడు ఒక చోట కూర్చుని సమాధిలో ఉండెడివాడు కాదన్న విషయం వారు ఎందుకు మరచిపోతున్నారు.ఒక చోట కూర్చుని జపమాలను త్రిప్పెడి వాడు కాదు. ఆంజనేయ స్వామి యొక్క సేవ మనోవాక్కాయ కర్మల ద్వారా చేసిరి, మనలోకూడా అటువంటి భావమే ఉందా? ఇటువంటి భావంతోటే మనం యదార్ధ రూపంగా ఆంజనేయుని యొక్క భక్తులమవగలము అనే విషయాన్ని మరువ కూడదు.

హనుమంతుడు ఏ కార్యము చేసి భక్తి శిరోమణి అయినాడో ఆ కార్యమును చేయవలసిందే, ఆ కార్యము ఏమనగా భక్తి, కర్మ, మరియు జ్ఞానము. భక్తి, జ్ఞానము, కర్మ, ఈ మూడింటిని కలిపి పాటిస్తూ ఉంటేనే యదార్థ రూపంగా మహాపురుషుని జీవితం ఉంటుంది. ఏ విధంగా అంటే మనం హాస్పిటల్ నామమును తలుస్తాము. అందులో 3 ముఖ్యమయిన భాగములు ఉంటాయి. 1) మందులు 2) ఆపరేషన్ 3) పై చికిత్స (ఆయింట్‌మెంట్ మొదలగు వాని పై పూత) ఒక వేళ హాస్పిటల్‌లో కేవలం మందులే ఉంటే మందుల భండారం అంటాము. కాని హాస్పిటల్ అని అనము. మరియు అక్కడ కేవలం ఆపరేషన్ ఉంటే అప్పుడు కూడా హాస్పిటల్ అని కూడా అనిపించుకోదు. ఇదే విధంగా అక్కడ కేవలం మందులు పైన కట్టులు కట్టడమే ఉంటే కూడా హాస్పిటల్ అని ఒప్పుకోము. హాస్పిటల్‌లో 3భాగములు కలిసే ఉంటాయి. దీనితోపాటు రోగమును కనిపెట్టుటకు సాధనం అనగా డాక్టరు ఉంటాడు. ఇవన్ని ఉన్నప్పుడే హాస్పిటల్ అని అనగలుగుతాము. ఇదే జ్ఞానము, కర్మ మరియు భక్తి కలిసి ఉండే విషయము. ఎన్నో విద్యలు తెలుసుకున్న వాడయినప్పటికి అర్జునుడు కృష్ణుడు ఏది చేయమంటే అది చేసాడు. ఆ కర్మ చేయుటలో విముఖుడవుటకు కారణం జ్ఞానం లేకపోవుటయే. తన కర్మ చేయుటకు బదులుగా వృధాగా శరీరం మీద మోహం కలిగింది. మరియు భగవంతునికి ఎదురుగుండా బాణమును త్యాగంచేసెను. కృషుడు జ్ఞానం ఎప్పుడు ఇచ్చునో అప్పుడు కర్మ యొక్క యదార్థరూపమును తెలియజేసినప్పుడు అర్జునుడు కృష్ణుడ్ని భగవంతునిగా తెలుసుకున్నాడు. మరియు భక్తి భావంలో మయి మరచినాడు. కర్మను విడిచిపెట్టిన అర్జునుడు కర్మయందు సంగలగ్నమయినాడు. అర్జునికి సత్యమయిన ఆత్మజ్ఞానం కలగగానే ఎవరిని యుద్ధంలో చంపుటకు ఇష్టపడలేదో వారిని యుద్ధంలో చంపి ప్రియ భక్తుడు అనిపించుకున్నాడు. నేడు కూడా ప్రజలు నిరంకారీ బాబా గారి దగ్గరకు వస్తారు. వారి యొక్క బాహ్యవేషమును చూసి మరియు గృహస్త జీవితము చూసి మహాత్మునిగా తలంచుటలో సందేహం కలుగుతున్నది. ఈ స్టేజి మీద స్క్రీని కూర్చుండ బెట్టుకునేవారు ఎలా మహాత్మలవగలుగుతారని ఆలోచిస్తూ ఉంటారు. కాని వారు మహాత్మ రాముణి కృష్టుణి మరచిపోతున్నారు.

ఇంకొకవిషయం వీరు ఏమంటున్నారంటే ఒక వేళ వారికి దేవుడు దొరికి ఉంటే వారు మరలా ఈ గృహస్త్రాశమం నుండి మరియు సమాజం నుండి ఏం పొందుతారు. ఎందుకు వారు ఒకచోట కూర్చుని సమాధి, భజనలో మైమరచి ఉండుటలేదు. మూడవ రకానికి చెందిన మనుషులు గురువుగారి దగ్గరకు వచ్చి బాబాగారు నా మనుసుకి శాంతి దొరుకుటలేదని అంటున్నారు. పూజలు,పఠనము, భక్తి మరియు యోగాభ్యాసము చేస్తూనే ఉన్నానుకాని మనసులో శాంతి లేదు. మనసు నిలకడగా ఉండుట లేదు. ఇటువంటి మాటలు అంటారు. ఎవరి మీద మనసు స్థిరంగా ఉంచదలచుకొన్నావో ఆ వస్తువుని ముందు తెలుసుకో. జ్ఞానం పొందు తరువాత మనసు దానంతట అదే స్థిరపడుతుందని చెప్పడం జరుగుతోంది. ఈ మాయ ప్రపంచంలో మనసు మాయలో ఉండుట వలన మనసు స్థిరంగా ఉండదు.

మనసు కోసం జ్ఞానం (పరమాత్మ ప్రాప్తి, జ్ఞానం స్థిరపడుట కోసం సద్గురువాజ్ఞ ప్రకారం కర్మ ఆచరణ) అవసరం ఉంది. ఏ జీవితంలో ఈ 3 విషయాలు ఒకేసారి ఉంటాయో అటువంటి మహా పురుషుడు జీవనముక్తుడ అవుతాడు. అంటే యదార్థ రూపంగా జీవితం అవుతుంది.

మన ఆత్మ ఒక బిందువు లాంటిది మేఘముల నుండి నీటి బిందువు తయారవగానే అది ఎక్కడకు వెళ్ళిపడుతుందో తెలియదు. ఏఏ స్థలంలో ఏఏ బిందువు పడుతుందో దాని రూపము ఆ విధంగానే మారి పోతుంది. ఏ విధంగా అంటే ఏ బిందువు మురికి కాలవలో పడుతుందో అది ఆ రూపముగానే తయా రవుతుంది. ఏది నదిలో పడుతుందో అది నది రూపంగా చేలలో ఉంటుంది. ఏది నూతిలో పడుతుందో అది ఆ నూతిలోని కప్ప మాదిరిగా తయారయి అందులోనే ఉంటుంది. మరి ఏ బిందువు సముద్రంలో పడుతుందో అది సముద్రరూపము దాల్చును. అది ఎల్లప్పుడు సముద్రముగానే ఉంటుంది.

ఈ విధంగానే మానవుని యొక్క ఆత్మ ఒక బిందువుతో సమానమయినది. తల్లి గర్భమునుండి శిశువు బయటకు వచ్చిన పెద్దవాడై ఎటువంటి వాతావరణములు గల సమాజంలో తిరుగుతూ ఉంటాడో వానిలో అటువంటి మనోభావములే దృఢంగా తయారవుతాయి. ఒక వేళ వాడు చెడ్డభావముల గల వానితో తిరిగితే మురికి కాలువ మాదిరిగా తయారవుతాడు సంకుచితమయిన ఆచారములను నమ్మేవానిగా తయారవుతాడు. వాడు ఆ సమాజంలో నూతిలో కప్పవలె ఆ ఆచార వ్యవహారములలో బంధింపబడి ఉంటాడు. పరిస్థితులను బట్టి ఆ సమాజం విడిచి పెట్టాలని ఉన్నా విడువలేక పోతున్నాడు. ఏ బాలునికి సముద్రం లాంటి విశాల భావములుగల సమాజము దొరుకుతుందో ఆ సమాజములోని శంకించుటకు వీలులేని, భ్రమలేని మరియు స్వచ్ఛమయిన మనోభావములు ఏర్పడతాయి. వాని మనసు స్వాతంత్ర్యమును పొందును. వాని ఆత్మ కూడా స్వతంత్రమగును. ఏ విధముగా పంజరం లోని పక్షి దాని నుండి విడిపడి విశాల ఆకాశంలో ఎగిరి స్వతంత్రమును పొందును కదా!


# విజ్ఞప్తి

సంత్ నిరంకారీ ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక

**వార్షిక చందా రూ.80/- శాశ్వత చందా రూ.800/-**

**ఎమ్.ఓ. పంపవలసిన చిరునామా.:**

**ఎడిటర్, సంత్‌నిరంకారీ (తెలుగు) సంత్‌నిరంకారీ సత్సంగ్ భవన్,**
**6-2-970, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004.**

**డి.డి. పంపవలసిన చిరునామా:**

**సంత్ నిరంకారీ మండల్**
**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004.**

***రెన్యువల్ :*** *ప్రతి సంవత్సరం వార్షిక చందా రెన్యువల్ జనవరి నుంచి డిసెంబర్ వరకు చెల్లించాలి. మనియార్డర్ ఫారం మీద సరైన ఇంటి చిరునామా, **టెలిఫోన్ నెంబర్** పోస్టల్ కోడ్ తెలియపరిచి పత్రిక నిరాటంకంగా మీకు చేరుటకు సహకరించగలరు.*

***ఏదైనా కారణం చేత పత్రిక అందని యెడల పత్రిక కార్యాలయం టెలిఫోన్ నెం.: 040 23317679 కు సంప్రదించగలరు.***

***రచయితలకు సూచన :***

*మీ రచనలు కాగితానికి ఒకవైపే స్పష్టంగా మార్జిన్ వదిలి అర్థం అయ్యేలాగా గుండ్రని అక్షరాలతో రాసి పంపగలరు.*

*వ్యాసాలు, గీతాలు నిరంకారీ మిషను సిద్ధాంతాలు, సద్గురు ఉపదేశ ఆదేశాలు సమయపు సద్గురుని ద్వారానే బ్రహ్మజ్ఞాన ప్రాప్తి, మానవత్వము, ప్రేమ, విశ్వమానవ సోదరత్వం మొదలగు అంశాలు కలిగియుండాలి.*

# సద్గురుని పై మనసు దృఢత్వమవ్వాలి!

*యం : రామలక్ష్మి, కాకినాడ*

**శ్లో॥ గురవే సర్వ లోకానాం - భిషజే భవరోగినామ్!**
**నిధయే సర్వ విద్యానాం - సద్గురు భ్యోనమోనమః**

భావంః- శ్రీ సత్యుడైన సద్గురువు మూడులోకాలకు నాయకుడై, ఎనుబది నాల్గు లక్షల జన్మలనెడి రోగాలను నయము చేయగల మహాజ్ఞాన ప్రదాతానిపుణ వైధుడై, సకల బ్రహ్మాండములో ఉన్న సర్వసంపదలకు, సర్వ విద్యలకు నిలయ రూపుడై జ్ఞాన ప్రదాత గా యున్న, నా సద్గురు దేవునికి కోటి వందనములు!

వాఖ్యః- మహాత్ములార్లారా "84" లక్షల జన్మలలో మానవజన్మ రావడం మరియు నేడు శ్రీ సద్గురు దేవుని చెంతకు చేరటం, అనేది నిజానికి ఎన్నో నోముల పంటే కాదా! ఈ దేవదేవుని పవిత్రానురాగం లభించటం ఒక వరమేకదా! అందరికీ జాతి, మత రూపు, రంగు, వర్ణ, బేదములు మరియు హెచ్చు, తగ్గులు అలాగే జ్ఞాన అజ్ఞాన, అర్హత, అనార్హాతా అనేది ఏ విషయాలు మనలో నుండి చూడక, మానవుడా నీవు ఇక నుండి ఒక మహాను భావుడవ్వాలి! అన్న శుభ సందేశ పిలుపు నిచ్చి ఆదుకొంటున్న తండ్రి వాస్తవానికి ఈ నిరంకార దెవదేవుని స్వరూపమే నేటి మన సద్గురు హారదేవుడు అనటానికి ఇది ఒక నిదర్శనము.

ఈ దయామయుడు "భగవంతుని ఉనికి ఎంతో సులువుగా తెలియ పరిచారు, మనం కూడా అంతే సులువుగా ఆచరణలో పెట్టాలి కదా!" అదే నిజమైన విశ్వాసమనబడును "ఇలా మంచి చెసుకొంటూ ఆచరించే మనసుకు " వంచన" చేయుటకు ఇక సమయమేది? తద్వారా మనలో సద్భావన జనియిస్తుంది, దీని ఫలితం సత్కర్మలు చేయటం ఆపై సత్కర్మలున్న వారే నిజమైన మహాపురుషులు అనబడుదురు కదా! అందుకనే మనిషి నిరంతరం దివ్య జీవితాన్నే కోరాలి కానీ దీర్ఘ జీవితం కాదుగా! ఇలా ఉంటే పాత్రదారి శిష్యుడు మరి సూత్రదారి సద్గురువు అవ్వటానికి ఎల్లప్పుడు జ్ఞాన సాధకులమై దృఢ చిత్తము కల్గియుండాలి కదా!

అద్దానికి పట్టి ఉన్న మట్టిని నిరంతరం తుడుస్తున్నట్లు ఈ సాధన వల్ల మనకు "గురుభక్తి" కలిగే భాగ్యం లభిస్తుంది ఇది నిజం మనలోని బ్రహ్మజ్ఞానం స్థిర పడాలంటే ఈ సాధన ఎలాగ ఉండాలంటే: "నీటిలో రాయి వెస్తే నీరు కదులును కానీ రాయి కదులదుగా, అలాగే కరగదుకదా! అదే నీటిలో మట్టి రాయి ఒకటి వేస్తే కదిలే నీరును గ్రహించిన రాయి కరిగి పోయి చివరికి దాని స్వరూపమే కనిపించదు అట్లే మానవ జన్మతో సంసారమనేది సాగరంనందు జ్ఞాన పురుషులు కలరు వారు కంకరి రాయిలాంటి ధృడచిత్తం కలిగిఉంటారు. సాధారణ మానవుని యొక్క కర్మలు మట్టిరాయిలా సంసార విషయ వాసనలకు కరిగి అరిహడ్ వర్గాలు అనెడి బరువులతో జీవితాన్ని తిరిగి పరమాత్మ చెంత చేర్చలేక పోతాయి అందుకనే జ్ఞాన పురుషులు అయి శిష్యులు నిరంతరం సద్గురుని సకలదేవతల స్వరూపంగా స్వీకరించి తన జన్మ సార్ధకత జేసుకోవటానికి అంగీకరించి మనోలగ్నత, స్థిరత్వము కల్గియుంటూ యున్న శిష్యుడు ధన్యుడు! ఆస్థానం మహాత్ములందరికి లభించాలని కోరుకొంటూ! అదే విశ్వాసముతో "సత్ సంగము, సేవా, స్మరణ" అట్టి మహాపురుషులు ద్వారా ఇంకా అభివృద్ధిలోకి రావాలని అందుకు సద్గురుని ఆశీర్వాద ప్రేమరేఖ మాలోని ధృడత్వాన్ని బ్రహ్మజ్ఞానం వైపు పెంపొందింపుము. శ్రీ సద్గురు హరదేవా! అంటూ సదా మీచరణాలలో దాసీ ప్రార్థన!

# జీవన గమ్యం

*– జి. కళావతి, కోరుట్ల*

జీవిత విధానం ఎలా అంటే జీవి చాలా రకాలుగా ఆలోచిస్తూ ఉంటుంది. కొన్ని సార్లు ఆనందంలో మునిగి తేలుతుంటుంది. మరికొన్ని సార్లు దుఃఖసాగరంలోకి వెళ్లుతుంటుంది. జీవి ఆనందంలో ఉన్నప్పుడు నేను నాది అనే అహంతో ఎదుటివారు వారి వారి ఆపదలు చెప్పిన చెవులకు వినబడదు. కంటికి కనబడదు. అదే జీవికి కొంచెం బాధ కలిగితె దుఃఖ సాగరంలోకి వెళ్ళి నాకు పరమాత్ముడు ఇలా చేసాడు, అలా చేసాడు అని నిందిస్తూ ఉంటుంది. ఈ జీవి రెండు విధాలుగా ఆలోచిస్తుంది. కాని పరమాత్మునికి తెలిసిందల్లా ఒకటే ప్రేమభావం ఎవరి మీద ద్వేషం ఉండదు. ఈయనను ఎవరు ఏరకంగా కొలిచినా అందరి మీద ఒకే చూపు, ఒకే ప్రేమ ఉంటుంది. అందుకే సుఖదుఃఖాలను సమానంగా స్వీకరిస్తూ జీవన ప్రమాణం సాగిస్తుంటే గమ్యం తానంతట తాను దొరుకుతుంది. జీవి మూడు విధాలా పాత్రలు చేస్తుంది. (1) బాల్యం, (2) యవ్వనం, (3) వృద్ధాప్యం. బాల్యంలో ఏమి చేసినా చిలిపిగా సరదాగా తెలియకుండానే గడిచిపోతుంది. యవ్వనం వచ్చేసరికి కోరికల భ్రమలో మునిగి పోతుంటుంది. మనిషి తన పుట్టుక గురించి గాని బాల్యం గురించి గాని ఏమి గుర్తుండదు. ఆ వయసులో జీవికి గతం లేదా భవిష్యత్తుతో పని లేదు. కోరికలతో జీవితాన్ని గజిబిజిగా చేసు కుంటుంది. నిజానికి తన లోపల తాను ఆకాశమంత విశాలమైన వాడు భూమి అంతటి సమానమైనవాడు. అన్ని అంతటి శక్తి కల్గిన వాడు నీరు అంతటి చల్లనైన వాడు. గాలి అంతటి సున్నితమైన వాడు. కాని భ్రమలో అన్ని మరిచి కోరికలతో జీవిస్తుంది. వృద్ధాప్యంలో ఆధ్యాత్మికత వైపు దారి చూపుతుంది. తన గమ్యం వెతుక్కుంటుంది. గమ్యం గొప్పదైతే చాలదు. అక్కడికి చేరే మార్గం పవిత్రమైనది. కావలి కాలం పరమాత్ముని ప్రసాదం దాన్ని ఆ భావంతోనే వినియోగించుకోవాలి. పరమాత్మున్ని సన్నిధానం పరమానందం అనుక్షణం స్మరణ ధ్యానంతో బ్రతికినట్లయితే జీవితమే ఆనందం ఒక్కసారి ఈ ఆనందంలోని మాధుర్యం చూస్తే మనసు ఆశ జోలికి పోదు. మనసు చాలా నిర్మలంగా ఉంటుంది. ఎందుకంటే ఈ మనసులో ఏమి ఉన్న పరమాత్మునికి తెలుసు. అందుకే మనసు పరమాత్మునితో కళ్యాణం చేసినట్లయితే జీవి వెళ్ళే గమ్యం పూలతోటగా మారుతుంది. ఈ జీవి 84 లక్షల జన్మల్లోకి వెళ్ళి చివరికి మానవ జన్మం ధరిస్తుంది. ఎలా? అంటే మనము పాత బట్టలు తీసివేసి కొత్తవి ఎలా వేసుకుంటామో ఈ జీవి కూడా అలాగే 84 లక్షల జన్మల నుండి మారుతూ ఎంతో కొంత పుణ్యం చేసుకుంటే చివరికి ఈ మానవ జన్మలోకి జీవి ప్రవేశిస్తుంది. ఈ జన్మ చాలా విలువైనది కనుక మనము చెయ్యవలసిన బాధ్యతలు మూడు ఉంటాయి. అవి ఏంటంటే సేవ, స్మరణ, సత్సంగ్ ఇవి మూడు ఈ జీవికి చాలా అవసరం. పరమాత్మునికి కావల్సినది కూడా ఇవి మూడు మనము గుళ్లోకి వెళ్ళి నైవేద్యాలు, ప్రసాదాలు ఇస్తుంటాము. కాని ఆయనకు కావల్సినవి ఇవన్నీ కావు. మంచి మనసుతో సేవ, స్మరణ చేసినట్లయితే ఈ జీవికి మళ్లీ జన్మ లేకుండా సరైన గమ్యం

దొరుకుతుంది. జీవాత్మను పరమాత్మునికి ప్రేమానురాగాలతో దగ్గర కావాలి మన మనసును ఎల్లవేళలా స్మరణతో నింపివేయాలి. అనురాగం అశాశ్వతమైనది. వాటికి అంకితమైనప్పుడు అనేక బాధలు మనల్ని వేదిస్తాయి. అనురాగాన్ని పరమాత్మ మీదకు మళ్ళిస్తే అంతా ఆనందమే అనురాగాన్ని పొందడానికి అర్హతల గలవాడు ఆయనొక్కడే. ఆయన ఎప్పుడు భక్తున్ని నిరాశపరచడు. తనను ప్రేమించిన వారికి అమృతానందాన్ని ఇస్తూనే ఉంటాడు. అందుకే అందరూ దయచేసి బాబాజీ చెప్పినట్లు ఆత్మ కళ్యాణం చేసుకుని ధన్యులు కండి. అప్పుడు జీవన గమ్యం పరమాత్ముని వైపు వెళ్తుంది.

---

# జ్ఞానం

**రాజ్యలక్ష్మి, ఏలూరు**

ఒక ఊరిలో గుడి ఉండేది ఆ గుడి పాత బడటం వలన కొత్త గుడిని కట్టి విగ్రహాన్ని దానిలోనికి మారుస్తున్నారు. విగ్రహాన్ని ప్రతిష్టించటానికి ఊరే గింపుతో తీసుకువెళుతుండగా భోరున వర్షం పడింది. ఆ వర్షానికి మట్టి విగ్రహం కరిగిపోవటాన్ని చూసి కంగారు పడిపోతుండగా పైన ఉన్న మట్టి కరిగి తళ తళలాడే బంగారు విగ్రహం బయటపడింది. దానిని చూసిన ఊరిజనం ఆనందపడారు దొంగల భయం కోసం దానిపైన మట్టిపూత పూశారు. ఇది ఆ విగ్రహం కథ కాదు మనందరికథ.

బాబాజీ మనందరి మీద జ్ఞానమనే కృపా వర్షం కురిపించటం మన మనలో పేరుకున్న అజ్ఞాన మంతా తొలగి అన్నిటికన్నా విలువైనటువంటి ఆత్మ తత్వం గురించి తెలుసుకున్నాము. అటువంటి సద్గురువుకి మన ఆచరణ ద్వారా కృతజ్ఞతలు తెలియ జేయాలి. ఒక పక్షి అడవి కాలిపోతున్నా ఎగరకుండా చెట్టుపైనేకూర్చుంది అప్పుడు చెట్టు, నీకు ఎగరడానికి రెక్కలు ఉన్నా ఎందుకు ఈ అగ్నికి ఆహుతి అవుతావు నాకు ఎలాగూ ఎగిరే శక్తి లేదు అంది.

బాబాజీ మనకు ప్రసాదించిన జ్ఞానమనే రెక్కలతో ఈ సంసారాన్ని దాటకపోతే ఈ జనన మరణ చక్రంలో నలిగిపోవలసిందే

బాబాజీ మనకు ప్రసాదించిన ఈ జ్ఞానం సెల్‌ఫోన్ లాంటిది మనం పూజల ద్వారా చేసే భక్తి ల్యాండ్‌ఫోన్ లాంటిది సెల్‌ఫోన్‌ని మనం ఏ పని చేస్తున్నా మన వెంటే ఉంచుకొని దానిని ఉపయోగించు కోవచ్చు. ఈ జ్ఞానం ద్వారా మనం ప్రతి నిమిషము భగవంతుణ్ణి చూపించి వదిలేయలేదు ప్రతిక్షణము భగవంతుణ్ణి చూసే విధంగా మనలని తయారు చేశారు. మనం గుడికి వెళ్ళిచేసే భక్తి వలన కొద్దిసేపు మాత్రమే ఆనందాన్ని పొందగలం. కాబట్టి మనం బయటి యాత్రలు కాకుండా అంతర్ యాత్రను మొదలుపెట్టాలి. మనసు లోపలికి వెళ్ళటంప్రారంభిస్తే భగవంతుని దగ్గరకు తొందరగా వెళ్ళగలము. ఇదే భగవంతుణ్ణి కలిసేందుకు బాబాజీ మనకు చూపించిన తేలికైన దారి. ఈ మార్గంలో బాబాజీని తోడుగా చేసుకొని ముందుకు ప్రయాణించాలి.

# అత్త, అమ్మకావాలి, కోడలు, బిడ్డ కావాలి

– మాణిక్ ప్రభు, చేవెళ్ళ

గృహం స్వర్గం కావాలంటే పరివారం అంతా ప్రేమతో ఉండాలి. ప్రేమ ఎలా కలుగుతుంది. ప్రేమభావం వుంటుంది కాని క్షణకాలం ప్రేమ మళ్ళీ అప్పుడే కోపం ఇలా ఉంటుంది. ఇలాకాక ఒక పూర్ణ సద్గురు చేత బ్రహ్మజ్ఞానం పొంది నిరంతరం సత్సంగం చేయడం వల్ల గృహంలో నిత్యం స్మరణ వల్ల గృహంలో శాంతి ప్రేమ కలిగి యుండి ఆ ఇల్లు ఒక స్వర్గంగా మారుతుంది. ఇంటిలో అత్త–కోడలు, కొడుకు ఉంటారు. ఇంటిని స్వర్గంగా మార్చాలన్నా, నరకంగా మార్చాలన్నా అత్తచేతిలో ఉంటుంది. ఇంట్లో పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు ఏ సమస్యలు ఉండవు. కొడుకు పెళ్ళయిన తర్వాత సమస్యలు మొదలవుతాయి. ఒకవేళ అత్త జ్ఞానవంతురాలు అయినచో వచ్చిన కోడలుకు అమ్మదగ్గర లేనిలోటు తీర్చి అమ్మ దగ్గరగా యున్న భావన కల్గిస్తుంది. అమ్మ స్థానంలో ఉండి కోడలును బిడ్డగా చూసుకుంటుంది. బిడ్డపై ఎలా ప్రేమను కలిగియున్నదో వచ్చిన కోడలుపై కూడా అంతే ప్రేమను కలిగియుంటుంది. జ్ఞానం లేకపోయినచో మనం చాలా గృహాల్లో చూస్తు వుంటాం అత్త అనే అహంకారం చేత కోడలిపై అధికారం చెలాయిస్తూ, నానా బాధలకు గురిచేస్తున్నారు. ఇంటిలో ప్రశాంతత లేకుండా చేస్తుంది. మరికోడలు కూడా అత్తను, అమ్మలాగా చూసి తన యొక్క సేవచేత అత్తకు మనసు అమ్మ మనసుగా మార్చాలి. అత్త తన కొడుకుపైన ఏవిధమైన ప్రేమ ఉందో కోడలుపైన అదే ప్రేమ ఉండాలి. మాటిమాటికి కోడలు తప్పులు లెక్కపెట్టక ప్రేమతో నచ్చచెప్పాలి. మరిఇంట్లో కూతురు యుంటుంది. అత్త కూతురు తప్పులు చూడక కోడలు తప్పులు తీసి జగడాలకు కారకులు అవుతారు. అలా కాకుండా కోడలు తప్పు చేస్తే బిడ్డ తప్పులను కప్పివుంచినట్లు కోడలు తప్పులు కప్పి వుంచి సర్దుబాటు చేయాలి. వరకట్నం తక్కువ తెచ్చిన చాలా బాధించడం జరుగుతుంది. అత్త వేధింపులకు ఎందరో కోడళ్ళు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అత్తల యొక్క కర్తవ్యము కోడలును బిడ్డగా చూసుకోవటం. అత్తలో అమ్మను చూసె గుణం కోడలు కలిగి ఉండాలి. ఆ పరివారం సద్గురు జ్ఞానం పొంది నిరంతరం సాధు మహాపురుషుల స్నేహ సాంగత్యం అలవరుచుకొనినచో, ఆ ఇల్లు భువిలో వెలిసిన స్వర్గం మాదిరి అవుతుంది. మరియు నేడు నిరంకారీ మిషన్‌లో నిరంకారీ బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ సన్నిధి చేరిన సద్గురు కృపచేత బ్రహ్మజ్ఞానం పొంది నిరంకారుని తోడునీడగా చూసుకుని బాబాజీ చెప్పిన జ్ఞానం కర్మరూపంలో చేసిన అత్తకోడలు కొడుకు అందరూ ఒకరినొకరు ప్రేమించుకొని కలిసిమెలిసి సుఖ సంతోషాలలో ఉండి ఆ ఇల్లు కళకళలాడుతూ ఆనందంగా ఉంటుంది.

# సమర్పణయే నిజ శిష్యునికి ఆధారము

## (సంపూర్ణ అవతారవాణి - 117)

*- కామగోని జీవన్ ప్రకాశ్, హైదరాబాద్*

సమర్పణయే శిష్యునికి ఆధారము. ఎప్పుడైతే భక్తుడు సద్గురుని చెంత పూర్తిగా సమర్పితుడు అవుతాడో, అప్పుడు అతనికోసం కీర్తిప్రతిష్ఠల ద్వారాలు పూర్తిగా తెరచుకొనబడి ఉంటాయి. భక్తిమార్గంలో సర్వస్వం కోల్పోయినవాడు విజేత అవుతాడు, సర్వం సమర్పించినవానికి సకలం సిద్ధించును.

సమర్పణ తరువాతి మెట్టు ఆజ్ఞాకారి తత్త్వము. సద్గురువు ఆజ్ఞను శిరసావహించు శిష్యుడు, సద్గురు ఆజ్ఞను ఆచరించు శిష్యుడు, గురువు యొక్క కళ్ళతోనే చూస్తాడు. గురువు యొక్క చెవులతోనే వింటాడు తన అస్తిత్వాన్ని గురువు యొక్క అస్తిత్వంతో విలీనం చేస్తాడు. భక్తిలోకంలో మొదటినుండి అర్జునుడు మరియు హనుమంతుని పేర్లను స్మరించుకుంటాం. అర్జునుడు శ్రీకృష్ణుని చరణాలకు సమర్పితుడైతే, హనుమంతుడు శ్రీరామచంద్రుని చరణాలకు సమర్పితుడు అయ్యాడు. శ్రీకృష్ణుడు అర్జునునికి యుద్ధరంగంలో విశ్వరూపం దర్శనం కలిగించి అర్జునుని ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చాడు. వీరి ప్రశ్నోత్తరముల క్రమం ఎంత పెద్దదిగా ఉండెను అంటే ఈ మొత్తం సంభాషణను భగవద్గీత యొక్క 18 అధ్యాయాలలో కూర్చటం జరిగింది. ఇక హనుమంతుడు మాత్రం తన సద్గురువును ఎటువంటి ప్రశ్నలు అడగలేదు. శ్రీరామ చంద్రుడు చెప్పిన ప్రతి మాటను తాను సత్య వచనములుగా స్వీకరించినాడు. హనుమంతుడు అసంభవం అనిపించు కార్యములను సఫలీకృతం చేశాడు; విశాలమైన సముద్రమును దాటి, లంకను చేరుకున్నాడు; లంకా దహనం చేశాడు, సంజీవనిని తీసుకొచ్చాడు, కాని ఎప్పుడూ కూడా ఇది తన గొప్పతనంగా, తన విజయంగా భావించలేదు. శ్రీరాముడే వీటన్నింటిని చేసేవాడు, చేయించే వాడుగా భావించాడు.

అర్జునుడు యుద్ధ భూమిలో ఎంతో గొప్ప గొప్ప యోధులను ఓడించి విజయుడైనాడు. కాని ఆ విజయానికి కారణం శ్రీకృష్ణుడే అన్న విషయం మరిచినాడు. యుద్ధం ముగిశాక శ్రీకృష్ణునితో మీరు ముందుగా రథం దిగండి. తరువాత నేను దిగుతాను" అని అన్నాడు. శ్రీకృష్ణుడు రథసారథి కాగా అర్జునుడు యోధుడు. ముందుగా సారథియే రథం దిగాలి కాబట్టి, ఆ భావంతో అర్జునుడు శ్రీకృష్ణుని ముందుగా దిగమన్నాడు. శ్రీకృష్ణ భగవానుడు ఆ రథం దిగగానే ఆ రథం కాలిబూడిదైపోయింది. ఎన్నో బాణములు ఆ రథానికి తగిలాయి కాని శ్రీకృష్ణుడు ఆ రథంపై ఉండటం వల్ల ఆ బాణముల ప్రభావం రథంపై పడలేదు. ఎప్పుడైతే శ్రీకృష్ణుడు రథం దిగాడో, వెంటనే బాణముల ప్రభావం వలన రథం కాలి బూడిదై పోయింది.

అర్జునుడు మరియు హనుమంతుడు ఇద్దరూ కూడా ప్రియమైన భక్తులుగా వారి జీవనాన్ని సాగించారు. సమస్త భక్త లోకానికి శిష్య మార్గమును చూపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని సద్గురువు యొక్క ప్రతివాక్కును సత్యవచనంగా భావించి వారి ప్రతి ఆదేశాన్ని సంపూర్ణ హృదయంతో స్వీకరించే ప్రయత్నం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఇదియే ఒక శిష్యునికి శ్రేష్ఠమైన మార్గం. ఈ మార్గమును ప్రతి శిష్యుడూ అనుసరించవ లెను. సద్గురువు పట్ల నిజమైన శిష్యునికి ఉండే ప్రేమ, సమర్పణ భావాలు శిష్యునిపై ఎంత ప్రభావం చూపుతాయంటే మృత్యువు కూడా వాళ్ళను భయపెట్టలేదు. సద్గురు పట్ల శిష్యునికి ఉండే ప్రేమాభిమానముల గూర్చి బాబా అవతార్‌సింగ్ జీ మహారాజ్ గారు అవతార వాణిలో ఈవిధంగా వర్ణించారు.

**గురువును కలియుట కొరకు శిష్యుడు, పర్వతమును లఘించేను**
**ప్రళయములో భీతిల్లడు తాను, ముందుకడుగు సాగించేను**
**శిరస్సరి చేతిలో ధరించి తాను, గురు మార్గమున నడిచేను.**
**"అవతారు"ని మాటిది గురుప్రేమికుడు, చావును కూడెదిరించేను.**

# పరమాత్ముని కృప

- జి.ఎమ్. రావు, భరత్‌నగర్ కాలనీ

పరమాత్ముని కృప లేనిచో ఏ వ్యక్తికైనా ఏ కార్యమైనా సాధించుట సాధ్యపడదు. భగవంతుడే మనకు సర్వకర్త భర్త. ఆయన అనుగ్రహం ఉండబట్టే మానవుడు నిత్య జీవితాన్ని నడుపు కొనగలుగు చున్నాడు. ఆయనకు దూరమైనచో అనేక ఇబ్బందు లకు లోనుగాక తప్పదు. కాబట్టి ఆయన కృపా కటాక్షములకు సర్వకాల సర్వావస్థల యందు కృషి చేసి సత్‌ఫలితాన్ని పొందుట మానవుని కనీస ధర్మం.

భగవంతుని కృపను బొందిన మహాపురుషు లను మన వేదాంత గ్రంథాల పుటలను తిరగవేసిన ఎందరినో తెలుసుకోగలుగుతాము. వారిలో ప్రముఖంగా ఎన్నుకున్న వారిలో ప్రహ్లాదుడు ధృవుడు మొదలైనవారు ఏ మానవ మాత్రుడు అనుభవించలేని కష్టాలు అనుభవించినప్పటికీ , తుదకు భగవంతుని కృప వలన చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయినారు. అలాగే గజేంద్రుడు మకరినోటికి చిక్కి దాని నుండి బయట పడలేక శ్రీహరిని త్రికరణ శుద్ధిగా ప్రార్థించి ప్రాణాన్ని దక్కించుకోగలిగాడు. దీనిని బట్టి మనకు తెలియునదే మనగా భగవంతుని అనుగ్రహం పొందగలిగిన ఎంతటి జటిలమైన కార్యానైనా సాధించుకోగలుగుతాము.

కరుణామయుడైన ఆ భక్తవత్సలుని సేవించి ఆయన అనుగ్రహం పొందిన మానవులు గాని మరే జీవరాసియైనా కలియుగమున సుఖసంతోషములతో గడపగలరని అంతిమమున భగవంతుని చేరగలరని మన శాస్త్రాలు నొక్కి వక్కాణించుచున్నవి. మానవుడు ఏళ్ళ తరబడి సాధించలేని కార్యమును భగవంతుడు ఒక్క ఘడియలో సాధించగలడని, ఫలితాన్ని భక్తుని పరము చేయగలడని తెలుపుచున్నది. భగవంతుని కృప ఉన్నప్పుడే మానవునికి భక్తి భావం ఏర్పడునని. వేదాంతపరమైన జ్ఞానముతో తను ఉద్ధరింప బడుటయే గాక తన పరిసరాల్లో యున్న వారికి కూడా ఆధ్యాత్మిక పరమైన జ్ఞానబోధ చేయగలసమర్థత పొందగలరని, సమాజంలో గౌరవమైన స్థానము పొందుటయే గాక భక్తవర్యుల జాబితాలో ఒకడుగా నిలవగలడని తెలియగలుగుచున్నాము.

భగవంతుని సన్నిధిని చేరవలెనన్న మానవుడు ఎంతటి భక్తి భావనతో ఉన్న సాధ్యపడదు. సద్గురువును ఆశ్రయించి ఆయన శిష్యరికంలో ఉన్నప్పుడు మాత్రమే కోరిక నెరవేరగలదు. మానవునికి భగవంతు నికి మధ్య గురువే సంధానకర్తగా వ్యవహరించే ఉత్తమ శక్తి. గురువు లేకుండా మానవుడు ఆధ్యాత్మిక రంగంలో గాని మరే ఇతర లౌకిక విషయాలలోను ఏమి సాధించలేడు. గురువు భగవంతుని కన్న మిన్న. గురువు భగవంతుడు ఎదురు వస్తే ముందుగా నేను గురువుకే నమస్కరిస్తా నన్నారు, భక్తవర్యులైన కబీరుదాసు. భగవంతుని అడ్రసు గురువుకి మాత్రమే

తెలియును. శిష్యుని నడవడి తెలుసుకొని అతనిని సరైన మార్గంలో నడిపించి సమాజంలో ఏవిధంగా ప్రవర్తిస్తే గౌరవ ప్రపత్తులు కలుగుతవో వివరంగా తెలియచేయగల శక్తి గురువు ఒకరే ఎవరైతే గురువు అధీనంలో నడుచుకుంటాడో అప్పుడే అతనికి ఆధ్యాత్మిక రంగంలో భక్తి, జ్ఞాన వైరాగ్యములు ఏర్పడతాయి. తద్వారా భగవంతుని సన్నిధి చేరు కొనుటకు మార్గం సులభతరమౌతుంది. గురువు లేనిదే కలియుగంలో ఏది సాధించలేమన్న సంగతి అందరికి విదితమే.

నిరంకారీ భక్తులకు ఉత్తముడైన పరమ గురువు అయిన బాబా శ్రీ హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు లభించారు. వారి శిష్యులు ఏజన్మలో చేసుకున్న పుణ్యఫలం వల్ల అంతటి గొప్ప సద్గురువు లభించాడు. గురువుకు సాధ్యపడని దేది లేదు. ఆయన వటవృక్షము లాంటివారు. ఆ వృక్షము నీడకు చేరిన ప్రతిజీవి చల్లని గాలి తగిలి ప్రశాంతత నొందుతవి. ఆయన కృపకు పాత్రులైన వారు ఇహమున సుఖసంపదలను బొంది, పరమున భగవంతుని సన్నిధికి చేరగలరనుటలో ఎలాంటి సందేహము లేదని విజ్ఞులు పలుకుచున్నారు. పరమాత్ముడు గురువు ద్వారా మానవునికి సర్వసుఖాలు మోక్షం ప్రసాదించ గలడు. కాబట్టి మానవమాత్రుడు ఎల్లవేళలా బాబా శ్రీహరదేవ్‌సింగ్‌జీమహారాజ్ కనుసన్నలలో మెలుగుట చాలా అవసరమని గ్రహించగలుగుతున్నాము.

మనలో ఉన్న మనోవికారముల వల్లనే మన శరీరమనే రథములో తిష్టవేసి ఉన్న పరమాత్మను చూడలేక పోవుచున్నాము. కారణం మాయ మనలను ఆవరించినందున, మన మనసే మనకు పరమాత్మకు అడ్డుగోడగా నిలిచినందున దీన్ని తొలగించు కొన వలయునన్న మనలో ఉన్న వికారగుణములను మొదలంటూ తొలగించుకోవల్సిన బాధ్యత మనపైన ఉన్నది. దీనికి గురువు సర్వాధికారి గురువు చెప్పిన రీతిలో నడుచుకొనినచో మన మనోవికారాలు భగవంతుని అనుగ్రహంతో తొలగిపోవును. అన్ని వేళలా మనకు శుభాన్ని చేకూర్చగల సమర్థుడు గురు వొక్కరే. కాబట్టి గురు ప్రేమను చూరగొనుచు, ఆయన అదుపాజ్ఞలలో నడుచుకొనుట ఉత్తమ శిష్యుల లక్షణం. అటువంటి వారిపై పరమాత్ముని కృప ఎల్లప్పుడు వర్షిస్తూ ఉంటుంది.

# పురుషార్థము

– కె. సుశీలారాణి, హైదరాబాదు

"పురుషార్థం" అంటే "ధర్మ, అర్థ, కామ, మోక్షములను సాధించటం" అని అంటారు. అసలు ముందు పురుషుడు అంటే ఎవరో తెలుసుకుందాం. పురుషుడు అంటే పరమాత్ముడు. ప్రకృతి అంటే స్త్రీ. భగవంతుడు పురుషుడు, సృష్టిని స్త్రీగా చెప్తారు. కాని లింగబేధంగా చూస్తే స్త్రీ పురుషులను వేరుగా వర్ణిస్తారు. మరి పురుషార్థాన్ని ఎవరు సాధించాలి? భగవంతుడా? కాదు. కారణం భగవంతుడు పరమ పురుషుడు. పురుషుడు అంటే పురంలో నివసించేవాడు. ఇక్కడ పురం అంటే "శరీరం" మరి నివసించేవాడు "జీవుడు" కనుక ఆ శరీరం స్త్రీదైనా, పురుషునిదైనా వారిని మనం "పురుషుడు" అని అనవచ్చు. మరి పురుషార్థం" అంటే పురుష జన్మనెత్తి, దాని అర్థమును, లక్ష్యమును చేరటం. అంటే చతుర్విధ పురుషార్థములను సాధించటం. మరి పురుషుని లక్ష్యమేమిటి? "జీవ బ్రహ్మైక్యం" చెందటం. అంటే బ్రహ్మ నుండి విడివడి వచ్చిన జీవుడు, తిరిగి బ్రహ్మలో ఐక్యం చెందడం ఏకమవ్వటం "పురుషార్థం". మరి ఎటువంటి పురుషుడు దీనికి అర్హుడు? ఇది ఎలా సాధ్యం అవుతుంది? ఈ పురుషులను ముఖ్యంగా 3 రకాలుగా వర్ణిస్తారు.

1. ఉత్త పురుషుడు
2. ఉత్పురుషుడు
3. ఉత్తర పురుషుడు

వీరి గురించి కొంచెం తెలుసుకుందాం.

1. ఉత్త పురుషుడు: అంటే పురుష జన్మ యొక్క శ్రేష్ఠత్వాన్ని తెలుసుకోక, కేవలం ఇతర జన్మలవలె కాలయాపన చేసేవాడు. కనీస మానవ లక్షణాలు కూడా లేకుండా, కేవలం తిండి, నిద్ర, సంపాదన అంటూ వృధాగా జీవితం గడిపేవాడు. భగవంతునిపై ఆసక్తి లేనివాడు.
2. ఉత్పురుషుడు : పురుషజన్మ గొప్పతనాన్ని తెలుసుకుని కేవలం అవసరార్థమే భక్తి చేయక, ఇంకా ఏదో ఉంది అని, దానిని తెలుసుకోవటానికి పాటుపడేవాడు. అతడే ముముక్షువు. పరమాత్ముణ్ణి అన్వేషించేవాడు.
3. ఉత్తరపురుషుడు : కేవలం కాలయాపన చేయ కుండా, అసలు రహస్యం తెలుసుకొని, దాన్ని సాధించి, ముక్తినొందినవాడు "ఉత్తర పురుషుడు". అంటే బంధనాల నుండి వైదొలగినవాడు. పరమాత్ముణ్ణే తన జీవిత పరమావధిగా చేసుకొన్నవాడు.

మరి ఈ స్థితికి మనం చేరుకోవాలంటే, ఎవరిని ఆశ్రయించాలి? భగవత్తత్వం అంటే ఇదేదికాదు, ఇంకా ఏదో ఉంది, అని మనలో కలిగిన తపనకు, మన అన్వేషణకు సమాధానం చెప్పి, మనలను శాంత పరచగల్గిన మహాత్ముణ్ణి ఆశ్రయిస్తేనే

మన కార్యం పూర్తవుతుంది. ఈ అన్వేషణనే "జిజ్ఞాస" అని కూడా పేర్కొంటాము. మన ఈ జిజ్ఞాస పూర్తి అవ్వాలంటే, మనము అటువంటి సమర్థత కల్గిన వ్యక్తిని చేరాలి. అతడు మనలను పరమాత్మునితో యోగం చెందిస్తాడు. అతడే సద్గురువు, ఈతడు ఒక శక్తి.

ఈ సద్గురువు మనలోని తపనను గ్రహించి, మనలను ''ఉత్తమ పురుషుని''తో అంటే పురుషోత్తమునితో కలుపుతాడు. మరి ఈ "ఉత్తమ పురుషుని" లక్షణాలు ఏమిటి? మన ధర్మగ్రంథాల్లో తెలిపినట్లుగా, ఉత్తమ పురుషునికి కూడా మూడు ముఖ్య లక్షణాలు ఉండాలి. అవి:

1. సర్వవ్యాపకత్వం:- అంటే సర్వజగత్తు(భౌతిక) లోనూ వ్యాపించి విస్తరించి ఉండగలగాలి.
2. త్రిలోక వాసిగా:- అంటే అన్ని లోకములందు వ్యాపించి విస్తరించి ఉండగలగాలి.
3. ధరించి, భరించాలి:- అంటే అన్నింటినీ ధరించి, భరించేవానిగా ఉండాలి. అంటే అన్నింటియందు ఉండి, వాటి భారం మోయాలి. దీనినే ఈశ్వర తత్త్వంగా కూడా చెప్పుకోవచ్చు. అంటే ఈతడికే ఈశ్వరుడు అనే పేరు కూడా ఉంది. "ఈశ్వరుడు" అంటే "నియంత్రించేవాడు" అని అర్థం. అంటే అన్నింటినీ తన వశంలో ఉంచుకొనే వాడు ఈశ్వరుడు అంటే ప్రతి దానిని నియంత్రించి, ధరించి, భరించేవాడు అంతటా ఉండేవాడు ఉత్తమపురుషుడు". మరి జీవునిలో పైన చెప్పిన లక్షణాలన్నీ ఉంటాయా? ఉండవు. ఎందుకంటే జీవుడు "కణం", స్వరూపరీత్యా పరిమితమైన వాడు. జ్ఞానం అపరిమితంగా ఉండవచ్చు. కాని స్వరూపం మితంగా ఉంటుంది. కనుక పైన చెప్పిన లక్షణాలన్నీ కేవలం "ఉత్తమ పురుషుని" లోనే ఉంటాయి. ఇటువంటి ఉత్తమ పురుషుణ్ణి జ్ఞానం ద్వారా పొందవచ్చు. ఈ పరమాత్మ జ్ఞానం పొంది, తమ జీవితంలో ఉత్తరగతులను సాధించటం, అంటే ఉత్తరోత్తర జన్మ లేకుండా చేసుకోవటాన్ని "పురుషార్థం" అంటారు. ఇది ఎలా సాధ్య పడుతుందంటే, ఈ పురుషార్థ సాధనకు మంచి మార్గదర్శకుడైన గురువు కావాలి, ఎవరికైతే ఈ ఎరుక కలిగి తను స్వయంగా తరిస్తూ, మనలను తరింపచేయగలిగే శక్తిని గురువుగా పేర్కొంటారు. మనం ఆశక్తిని అన్వేషించి ఆశ్రయించాలి.

నేడు నిరంకారీ మిషన్ పీఠాధిపతులైన శ్రీశ్రీశ్రీ హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు ఈవిధంగా మానవకోటికి పరమాత్మతో పరిచయం కల్గించి పురుషార్థాన్ని సాధించటంలో తోడ్పడుతున్నారు. కేవలం పరమాత్మ పరిచయమే గాక, ఈ భావానుభూతి నిరంతరంగా ఉండేందుకుగాను, భక్తులను సత్సంగం సేవ, స్మరణ, అనే సాధనలతో "పురుషార్థం" వైపుగా నడిపిస్తున్నారు.

# "వాక్కు సుమాలు"

1. దయ్యం, భూతం, పిశాచము,
భ్రమ ఇది కేవలం అజ్ఞానం.
ఉన్నది వీటికి విరుగుడు తప్పక -
సద్గురుడిచ్చే బ్రహ్మజ్ఞానం.

2. 'పూజా, పఠనం, ఆచారాలు,
ఉన్నవి జగతిలో ఉన్నట్లు -
వీటిపైన మనకు విమర్శ వద్దు,
నడుచుకో సద్గురువు అన్నట్లు.

3. దివ్యమైన సద్గురుని రూపము,
ధీరగుణమును నీకిస్తుంది -
హృదయము లోపల ఉంచి కొలిస్తే,
ఉజ్జ్వలమ్ముగావిస్తుంది.

- కామగోని బిక్షపతి, హైద్రాబాద్.

## కాలమనే బండి

*– ఎస్. అనంతలక్ష్మి, పోడూరు*

కాలమనే బండి సాగిపోతోందిరా, ఏమి సాధించామో అర్థం కాకుందిరా(2) ॥కా॥

1. వెళ్ళ ఏమో పై బడి ఒళ్ళు పెరిగిపోతుందిరా, భూమికే భారమని తల్లడిల్లవద్దురా ॥కా॥

2. సంసార తపనకే సమయమంతా ఖర్చురా, సంపాదనకే తనువంతా తల్లడిల్లు చుండెనురా
పోయిన సమయం నిమిషమైన రాదురా, సత్సంగం మానకుండా నిత్యమూ చేయుమురా ॥కా॥

3. ఎంత ఉన్న నీతోటి చిల్లిగవ్వ రాదురా, నడిచెను నలుగురూ వల్ల కాటి వరకురా
సాంగత్య సమయము మన జన్మకు ధనమురా, నా మాట ఆలకించి సత్సంగం మానకురా ॥కా॥

4. హీన జన్మలెన్నెన్నో చూస్తుంటిని కదరా, ఎందుకిలా పుట్టామో ఆలోచించి చూడరా
సద్గతిని పొందుకోరి సద్గురుని చేరరా, సత్సంగ మహిమను చెప్పి మృత్యుంజయుని చేసెనురా ॥కా॥

## షోడశోపచార పూజ – భక్తిగీతం

*– కె. సుశీలారాణి, హైదరాబాద్*

షోడశోపచార పూజ చేతు..... నీకు ॥ షోడ॥

భక్తి విశ్వాస సుజ్ఞాన సంపదలతో, నా హృదయ కుహరమె – నీ మందిరముగ చేతు ॥షోడ॥

1. నీ నామ ధ్యానమ్మె చేతు ... దేవా నా హృదయపీఠిక నీ ఆసనమ్ముగా చేతు ॥2॥
అర్ఘ్యపాద్యమ్ములతో – పంచప్రాణ అమృతమిత్తు, నదుల జలములర్పించి – నీలాంబరమే వేతు ॥షోడ॥

2. ప్రేమ జంధ్యమె నీకు వేతు దేవా, గుణగంధమెపూసి శ్రద్ధ పూలపూజింతు ॥2॥
నీ జ్ఞాన అగ్నిలో వికారాల ధూపమేతు, నివేదనగా నీకునా – జీవనమె అర్పింతు ॥షోడ॥

3. తనువు మరిచి – తాంబూలమిత్తు దేవా, ఆనంద నీరాజనమె నీకు అర్పింతు ॥2॥
ఆత్మప్రదక్షిణ చేసి ప్రసాదము స్వీకరించి, నీకు జోల పాడుతూ – నీతోనే నిదురింతు ॥షోడ॥

# ఆధ్యాత్మిక సూక్తులు

*– పువ్వుల జగన్నాథ స్వామి, చోడవరం*

- **పంచప్రమాణములను జ్ఞానము పొందిన ప్రతి మహాత్ములు చదువుట ద్వారా, సేవ, స్మరణ సాంగత్యముల ద్వారా పూర్తిగా ఆచరించిన ఎడల, మన స్నేహితులకు, బంధువులకు అన్ని విషయాలతో సవివరంగా ఉత్తరం వ్రాసి కవర్‌లో పెట్టి, అంటించి, అడ్రస్ రాయకుండా పోస్టు చేసిన చందంగా మారును.**

- జ్ఞానం అనుసరణ, ఆచరణ ఎంత ముఖ్యమో గ్రహించి అడ్రస్ లేని ఉత్తరం చేసే ప్రయాణంలా కాకుండా, మోక్షం అనే గమ్యం చేరే సాధన చేయవలెను.

- ప్రతి జ్ఞాని తప్పనిసరిగా కనీసం సంవత్సరమునకు ఒక జ్ఞాని నైననూ తయారుచేసి తన ప్రచారమునకు పరమార్థం పొందవలెను. మన సద్గురువు అందు నిమిత్తమై చేసే పరిశ్రమను జ్ఞానులు గ్రహించవలెను.

- ఎవరూ నాకు జ్ఞానం ఇవ్వండి అని మహాత్ముల చెంతకు చేరరు. కాబట్టి మహాత్ములే వారి చెంతకు చేరి, వారి సంశయములను నివృత్తి చేసి వారిని మన నిరంకారీ సిద్ధాంతముల వైపు ఆకర్షింపచేయాలి. ప్రతీ ప్రమాణమును వారికి విశదీకరించాలి. వారిచే ఆచరింపచేయాలి. మోక్ష మార్గమునకు వారు కూడా చేరునట్లు చేయవలెను.

# పశ్చాత్తాపం

-హిందీ మూలం విపిన్‌కుమార్
తెలుగుసేత, రజియా, హైదరాబాద్

బంటి అనే కోతి రెండు రోజులుగా ఆసు పత్రిలో ఉన్నది. దానికి ఒక కాలి ఎముక విరిగి పోయింది. శరీరమంతా గాయమయ్యింది. కనీసం 15 రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని డాక్టర్లు చెప్పారు. బంటి యొక్క స్వయంకృతాపరాధానికి ఫలితమే ఇది సరిగ్గా ఒక నెలక్రితం, తండ్రిదగ్గర మారాం చేసి బలవంతంగా ఒక సైకిల్ కొన్పించుకుంది బంటి.

నిజానికి ఇంట్లో ఎవ్వరికీ బంటికి సైకిల్ కొనివ్వడం ఇష్టంలేదు. అందుకే తల్లి అతనికి బుజ్జగించదల్చుకొని బిడ్డా, నీవు ఇంకా చిన్నవాడివి అంది.

తండ్రి – ముందు సైకిల్ నడిపించటం నేర్చుకో, తర్వాత కొంటాను అన్నాడు.

కాని బంటి ఎవ్వరి మాటా వినలేదు. ఒక రోజు సైకిల్ కోసం నిరాహారదీక్ష మొదలుపెట్టాడు.

సైకిల్ కొంటూనే బంటి యొక్క కాళ్ళు భూమి మీద నిలబడలేదు. సైకిల్‌ను ఎలికాప్టర్‌లాగ నడిపించటం మొదలుపెట్టాడు. తన ఇష్టం వచ్చినట్లుగా సైకిల్‌తో ఆడుకోసాగాడు ఒకసారి స్నేహితులతో పందెం వేయటం, మరి ఒకసారి రద్దీ రోడ్డు మీద హెండిల్ వదిలి సైకిల్ నడుపుతూ చుట్టు ప్రక్కల చూడకుండా గంట కూడా కొట్టకుండా బ్రేకు వేయకుండా నడప సాగాడు. ఒకరోజు ఇలాగే చాలావేగంగా సైకిల్ నడుపుతూ స్కూల్ కాంపస్‌లో ప్రవేశించి, హెడ్‌మిస్ట్రెస్ అయిన రాణి అనే కోతిపై సైకిల్‌ను ఎక్కించేసాడు బంటి. రాణి యొక్క కాలు వాచింది. చిన్న పిల్లవాడు అని భావించిన హెడ్‌మిస్ట్రెస్ మందలించి ఊరుకుంది.

కాని మరునాడు, పీలు అనే కుందేలు మీదకు సైకిల్ ఎక్కించేసాడు బంటి. పీలు స్కూల్ పిల్లందరిలో చదువులో చురుకైన, నడవడిలో నెమ్మదైన విద్యార్థి. అసలే అనారోగ్యంతో ఉన్న పీలు నడుముపై తీవ్రంగా దెబ్బ తగిలింది. నొప్పితో ఇబ్బంది పడుతూ, పీలు చాలా రోజుల వరకు స్కూల్‌కు రాలేదు.

పీలు వాళ్ళ నాన్న లాయర్. స్కూల్‌కు వచ్చి హెడ్‌మిస్ట్రెస్ దగ్గర బంటి మీద పిర్యాదు చేసాడు. మేడమ్ కోపంతో బంటి వానరానికి రాడ్ కార్డ్ ఇచ్చింది. ఆ కార్డ్ చూసిన బంటి వాళ్ళ నాన్న స్కూల్‌కు వచ్చాడు. అతడు మేడమ్‌తోను, పీలు వాళ్ళ నాన్నతోను క్షమాపణ కోరాడు.

నేను నా కొడుకు తప్పుకు ఇలా ఇద్దరిని క్షమించమని అడుగుతున్నాను. బంటి తిరిగి అటువంటి తప్పు చేయకుండా చూసుకుంటాను. కాని బంటి అంత సులభంగా మారతాడా? ఒకరోజు రోడ్డు ప్రక్కన నిలబెట్టి ఉన్న రిక్షాను వెనుకనుంచి బంటి, ఢీకొట్టి, రిక్షా అతను కోపగించుకుంటే అతనిమీద మండిపడ్డాడు బంటి.

రెండు రోజులక్రిందటే బంటికి శిక్ష పడినిది. స్కూల్ వదిలిపెడుతూనే బంటి సైకిల్‌స్టాండ్ నుంచి సైకిల్ తీసి వేగంగా సైకిల్ తొక్కసాగాడు. చూస్తున్న వాళ్ళంతా ఆశ్చర్యపోయారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎద్దురాజు వెనుకనుంచి, "ఇంత వేగంతో నడపకూ అని చెప్పినా వినలేదు.

బంటికి వేగంగా సైకిల్ నడపాలనే భూతం ఆవహించింది. అతని ఇంటి వెళ్ళే దారిలో ఒక మలుపు ఉంది. ఎదురు రోడ్డులోంచి జీపు హారన్ కొట్టుకుంటూ వస్తుంది. కాని బంటి వేగంగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్ళి జీపుని ఢీ కొట్టాడు.

బంటి సైకిల్ జీపుకు డీ కొట్టుకుని తునా తునకలయ్యింది. బంటి వెళ్ళి దూరంగా ఎగిరిపడుతూనే స్పృహ కోల్పోయాడు. అప్పుడు ఆసుపత్రికి బంటికి తీసుకువచ్చినప్పుడు వైద్యులు పరీక్షించి ఒక కాలి ఎముక విరిగిందని చెప్పారు.

ఆసుపత్రిలో మంచంపైన పడి ఉన్న బంటి ఉండి. ఉండి తను చేసిన వానికి పశ్చాత్తాపం పొందసాగాడు. తనలో తనే గొణుక్కోసాగాడు, "నేను పెద్దవారిర మాట విని ఉంటే, ఇలా అయి ఉండేది కాదు" అని అనుకోసాగాడు.

# బ్రహ్మైక్యం

కొమ్మాది, విశాఖపట్నం: కుమారి వరలక్ష్మి విశాఖపట్టణం జిల్లా కొమ్మాదిలోని కార్పెంటర్ కాలనీకి చెందిన భక్తురాలు. 14వ తేదీ నవంబర్, 2011న నిరంకారీ వార్షిక సంత్ సమాగం ఢిల్లీలో బ్రహ్మలీనమైనారు.

17 సంవత్సరాల చిన్న వయసులోనే బ్రహ్మజ్ఞానం పొంది, సేవాదళ సభ్యురాలుగా గురుదేవుల కృపకు పాత్రురాలైనది. మానవ జన్మకు లక్ష్యమైన ఆత్మజ్ఞానం అందుకొని కృతార్థురాలైనది.

ప్రాంతీయ సత్సంగాలలో చురుకుగా పాల్గొంటూ తన సోదరితో కలిసి అక్కడి మహాత్ములు రత్నాకర్ గారి ప్రోత్సాహంతో మధుర స్వరభక్తి గీతాలు పాడుతూ కుమారి వరలక్ష్మి తన్మయత్వం చెందుతూ ఇతరులకు కూడా ఆనందములనందించుచుండేది.

***– రత్నాకర్, బండపట్ల, విశాఖజిల్లా***

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

JANUARY 2012
Hyd. Postel Regd. No. L11/RNP/HD 951/2012- 4

Rev. Sarah Veskar Hon'ble Prime Minister of St. Morten and Hon'ble Deputy Prime Minister Rev. Theo Haligar heartily greeting Satguru Babaji and Pujiya Mataji during a congregation there

Inaugurating Sewa of 64th Annual Nirankari Sant Samagam, Satguru Babaji, Pujiya Nirankari Rajmataji, Mataji and the organising saints

Satguru Babaji blessing devotees at work in the preparations of 64th Annual Sant Samagam, Delhi

Posted at Hyderabad. Prescribed dates 7th & 8th